నేటి దినపత్రిక
# సూర్య
సోమవారం
26 ఫిబ్రవరి
2024
పేజీలు 6
ప్రకాశం
బాపట్ల







ఆదివారం మధ్యాహ్నం ఒంగోలు నగర పరిధిలోని ఇండస్ట్రియల్ ఏరియా నందు షైక్ ఇస్రాద్ ఫ్యాక్టరీ నందు ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న ఒంగోలు మాజీ శాసనసభ్యులు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధన్ రావు, గజమాలలతో ఘనంగా సన్మానించిన పార్టీ నేతలు.

## ముగిసిన గ్రూప్-2 పరీక్షలు

### పరీక్షా కేంద్రాల వద్ద భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన ఎస్పీ పరమేశ్వరరెడ్డి





ఒంగోలు, మేజర్‌న్యూస్ : జిల్లాలో గ్రూప్-2 స్క్రీనింగ్ టెస్ట్ వ్రాత పరీక్షలు ముగిశాయి. ఒంగోలులోని క్విజ్ ఇంజనీరింగ్ కాలేజీ, రైస్ ఇంజనీరింగ్ కాలేజీ,ఎకెవికె కాలేజీ, నాగార్జున డిగ్రీ కాలేజీ, ఎస్‌ఎస్‌ఎన్ కాలేజీల పరీక్షాలను ఎస్పీ పరమేశ్వరెడ్డి పరిశీలించారు. పరీక్షా కేంద్రాల వద్ద బందోబస్తు విధులు నిర్వహిస్తున్న పోలీసు అధికారులు మరియు సిబ్బందికి పలు సూచనలు తెలియజేశారు. పరీక్షా కేంద్రంలోకి స్మార్ట్ వాచ్, మొబైల్‌ఫోన్స్, ఐపాడ్, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించరాదని, పరీక్షా కేంద్రాల పరిసరాల్లో పరీక్షకు కేటాయించిన సిబ్బంది తప్ప ఇతర సిబ్బంది, వ్యక్తులు గానీ ఉండకుండా చూడాలని, పరీక్షలు ప్రశాంత వాతావరణంలో ఎటువంటి విమర్శలకు తావులేకుండా సమర్ధవంతంగా నిర్వహించడానికి పకడ్బందీ చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. అనంతరం పరీక్ష జరుగుతున్న తీరును పరీక్ష కేంద్ర అధికారులను అడిగి తెలుసుకున్నారు. పరీక్ష సమయంలో అభ్యర్థులకు ఏలాంటి ఇబ్బం దులు లేకుండా చూసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 49 పరీక్షా కేంద్రాల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు, అవకతవకలు జరగకుండా పటిష్ఠమైన భద్రత చర్యలు చేపట్టామన్నారు. ఎస్పీ వెంట స్పెషల్ బ్రాంచ్ సిఐ కె.వి.రాఘవేంద్ర, సిబ్బంది ఉన్నారు.

## కౌన్సిల్‌లో మేయర్ తీరు మారాలి

### విపక్ష కార్పొరేటర్ల వాదనలు పట్టించుకోరా.. అడ్డదారుల్లో అజెండా ఆమోదమేంటి?

### వైకాపా కార్పొరేటర్లు, నాయకులకు తొత్తులుగా అధికారులు

### 38వ డివిజన్, జనసేన కార్పొరేటర్ మలగా రమేష్



ఒంగోలు, మేజర్‌న్యూస్ : కౌన్సిల్‌లో మేయర్ గంగాడ సుజాత తీరు మారాలి, విపక్ష కార్పొరేటర్ల వాదనలు పట్టించుకోకుండా, ప్రాధా న్యత ఇవ్వకుండా గొంతునొక్కుతూ అడ్డదారుల్లో అజెండాను ఆమోదిస్తు న్నారని 38వ డివిజన్ జనసేన కార్పొరేటర్ మలగా రమేష్ ధ్వజమె త్తారు. ఒంగోలు నగర అభివృద్ధికి, ప్రజల సమస్యలకు ప్రాధాన్యత ఇవ్వకుండా అధికార కార్పొరేటర్లు ఇష్టమెచ్చినట్లు మాట్లాడటం, ప్రతిపక్ష కార్పొరేటర్లు లేవనెత్తిన సమస్యలపై చర్చించకుండా కౌన్సిల్‌ను అర్ధాంతరంగా ముగించడం సరికాదని ఆదివారం పత్రికా ప్రకటన ద్వారా మలగా సూచించారు. గౌరవమైన పదవీలో ఉన్న మేయర్ గంగాడ సుజాత సభా మర్యాదలు పాటిస్తూ సభ్యులను గౌరవించాలని, తగిన సమయం కేటాయించాల్సిన బాధ్యత ఆమెపై ఉందన్నారు. అజెండాలో అంశాలపై సుధీర్ఘంగా చర్చించకుండా అర్ధవంతంగా ముగించడం సరైన పద్ధతి కాదని హితవు పలికారు. అధికార పార్టీ కార్పొరేటర్ల వత్తిళ్లకు మున్సిపల్ యంత్రాంగం తలొగ్గి అడ్డదారుల్లో పనులు చేయడం సిగ్గు చేటు. ప్రభుత్వాలు, పాలకులు శాశ్వతం కాదు, రేపు ప్రభుత్వం మారిన తర్వాత ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించి చేపట్టిన పనులకు మున్సిపల్ అధికారులపై కఠిన చర్యలు తీసుబడతాయని హెచ్చరించారు. అది మదిలో పెట్టుకొని అధికారులు వారి ఉద్యోగ విధులను నిర్వర్తించాలని హెచ్చరించారు.







# వైసిపి పాలనతో సంక్షోభంలో ముస్లింల సంక్షేమం

### జగన్‌రెడ్డి కనుసన్నల్లోనే ముస్లింలపై దాడులు - ముస్లింల ఓట్లతో అధికారంలోకి వచ్చి తీవ్ర అన్యాయం - ముస్లింల సంక్షేమ పథకాలన్నీ పునరుద్ధరిస్తాం - ముస్లింల సంక్షేమ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

### అట్టహాసంగా ఘర్ ఘర్ కా నారా చంద్రబాబు హమారా ఆత్మీయ సమావేశంలో శాసనమండలి మాజీ చైర్మన్ షరీఫ్, తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి, మైనారిటీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు మౌలానా మస్తాన్ అహ్మద్, టిడిపి జాతీయ అధికార ప్రతినిధి నసీర్ అహ్మద్

పర్చూరు, మేజర్‌న్యూస్: వైసిపి పాలనలో సీఎం జగన్ మోహన్ రెడ్డి హయాంలో ముస్లిం మైనారిటీల సంక్షేమాన్ని సంక్షోభంలోకి నెట్టివేశారని శాసనమండలి మాజీ చైర్మన్ ఎంఎ షరీఫ్, తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, తెలుగుదేశం పార్టీ జాతీయ అధికార ప్రతినిధి గుంటూరు టిడిపి ఇన్చార్జ్ నసీర్ అహ్మద్, మైనారిటీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు మౌలానా మస్తాన్ అహ్మద్‌లు అన్నారు. ఆదివారం పర్చూరులోని అద్దంకి నాంచారమ్మ కళ్యాణ మండపం వద్ద ఘర్ ఘర్ కా నారా చంద్రబాబు హమారా కార్యక్రమంలో భాగంగా జరిగిన సభలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముస్లిం ఓట్లతో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేసిందని మండిపడ్డారు. జగన్ మోహన్ రెడ్డి పాలనలో ముస్లింలపై దాడులు దౌర్జన్యాలు పెరిగిపోయాయన్నారు. అధికారం కోసం ముస్లింల ఓట్ల కోసం మొసలి కన్నీరు కార్చిన జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన వెంటనే ముస్లిముల సంక్షేమాన్ని విస్మరించారన్నారు. ముస్లింల అభ్యున్నతిని విస్మరించి వారికి మొండిచేయి చూపిన ఘనత జగన్ మోహన్‌రెడ్డిదేనన్నారు. తెలుగుదేశం ప్రభుత్వంలో అమలు చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలన్నీ జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేయకుండా రద్దుచేసి ముస్లింలను దగా చేశారన్నారు. రాష్ట్రంలో మైనారిటీ వర్గాలపై వందమందికి పైగా దాడులు హత్యలు ఆత్మహత్యలకు వైసిపి ప్రభుత్వం వేధింపులే కారణం అన్నారు. మైనారిటీ వర్గాలను చిత్రహింసలకు గురిచేసిన ఘనత వైసీపీ ప్రభుత్వానిదేనన్నారు. ముస్లిం మైనారిటీలకు అనేక హామీలు ఇచ్చి వాటిని అమలు చేయకుండా మోసం చేశారన్నారు. ముస్లింల సంక్షేమం అభివృద్ధికి తెలుగుదేశం పార్టీ కట్టుబడి ఉందన్నారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ముస్లింలకు అనేక రకాల అభివృద్ధి ఫలాలు అందించామని గుర్తు చేశారు. 50% సబ్సిడీతో రెండు లక్షల వరకు రుణాలు 50 కోట్లతో నూర్ భాషా ఫెడరేషన్ ఏర్పాటు చేశామన్నారు. పేద ముస్లిం విద్యార్థుల కు ఉర్దూ ఇంగ్లీష్ మీడియం లో గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేసి స్కాలర్‌షిప్లు అందించడం జరిగిందన్నారు. పేద ముస్లిం విద్యార్థులకు విదేశీ విద్యకు పది లక్షల ఆర్థిక సహాయం అందించడం జరిగిందని గుర్తు చేశారు. దుల్హన్ పథకం ద్వారా 50 వేలును ఎలాంటి షరతులు లేకుండా 38 వేల మందికి ఆర్థిక సహకారం అందించడం జరిగిందన్నారు. 300కు పైగా షాదీఖానాలను ఏర్పాటు చేసి అత్యాధునిక హంగులతో నిర్మించామన్నారు. హజ్ హౌస్‌ల నిర్మాణం, ముస్లింల యువతకు ఉపాధి అవకాశాలు, వేలాది మసీదులకు మరమ్మత్తులు, మసీదుల పునర్నిర్మాణం, ఉర్దూ భాషను అధికార భాష గా గుర్తింపునకు తెలుగుదేశం పార్టీ కృషి చేసిందన్నారు. వక్ఫ్ ఆస్తుల పరిరక్షణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నామన్నారు. ముస్లింల అభ్యున్నతి లక్ష్యంగా తెలుగుదేశం పార్టీ పని చేస్తుందని పేర్కొన్నారు. తొలుత అతిథులకు ముస్లిం సోదరులు ఘన స్వాగతం పలికారు. పుష్పగుచ్ఛం అందించి శాలువాలతో సత్కరించారు. ముస్లింల ఆత్మీయ సమావేశం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజ్ సెక్రటరీ అబ్దుల్ రజాక్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంటు కార్య నిర్వాహక కార్యదర్శి జమాలుద్దీన్, పర్చూరు మండల పార్టీ అధ్యక్షుడు షేక్ షంషుద్దీన్, కారంచేడు, చినగంజాం మండల ప్రధాన కార్యదర్శులు ఖాసిం, ఆజాద్, పార్లమెంట్ నాయకులు హుస్సేన్, రఫీ, అబ్దుల్ మునీఫ్, ఫరీద్, మస్తాన్, షేక్ హుస్సేన్, షేక్ రసూల్, హుస్సేన్, గౌస్, హుస్సేన్, బాబర్, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.





## టిడిపికి న్యాయవాదులు అండగా నిలవాలి

### ఒంగోలు పార్లమెంట్ టిడిపి న్యాయ విభాగ సమావేశంలో నూకసాని

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ న్యాయ విభాగం సమావేశం ఒంగోలు తెలుగుదేశం పార్లమెంటరీ కార్యాలయంలో ఒంగోలు పార్లమెంటరీ న్యాయ విభాగం అధ్యక్షులు సన్నెబోయిన శ్రీనివాసులు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ రాబోయే సార్వత్రిక ఎన్నికలలో జిల్లాలోని అన్ని నియోజక వర్గాలలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులకు, న్యాయవాదులందరూ, తగిన న్యాయ సలహాలు, సహకారములను అదించి వారి విజయాలకు దోహదపడాలని సూచించారు. ఈ సమావేశమునకు ముఖ్య అతిథిగా తెలుగుదేశం పార్టీ, ఒంగోలు పార్లమెంటు అధ్యక్షులు డా.నూకసాని బాలాజీ విచ్చేసి, మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి న్యాయవాదులు అందరూ తగిన సలహాలు, సూచనలు ఇస్తూ పార్టీ గెలుపుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపినిచ్చారు. అదేవిధంగా పార్టీ కోసం కష్టపడి పనిచేసిన న్యాయవాదులను గుర్తించి వారికి పార్టీలో సముచిత స్థానాన్ని కల్పిస్తుందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ సమావేశంలో జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు సన్నిబోయిన శ్రీనివాసులు నాయుడు, ఉపాధ్యక్షులు పెండ్యాల శివహరి, ప్రధాన కార్యదర్శి షేక్ మహమ్మద్ వలి, అధికార ప్రతినిధి షేక్ షబ్బీర్, కార్యనిర్వాహక కార్యదర్శి కొత్తగొర్ల వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శులు కే. బెంజిబాబు, బత్తుల మురళీకృష్ణ, మన్నెం సురేష్ కుమార్, ఒంగోలు నియోజవర్గ లీగల్ సెల్ అధ్యక్షులు గోనుగుంట్ల శ్రీకాంత్, ఎర్రగొండపాలెం నియోజకవర్గం లీగల్ సెల్ అధ్యక్షులు డిసిహెచ్ హనుమా నాయక్, మార్కాపురం నియోజకవర్గ లీగల్ సెల్ అధ్యక్షులు మన్నెం సత్యనారాయణ, కొండెపి నియోజకవర్గ లీగల్ సెల్ అధ్యక్షులు వి.మారుతి ప్రసాద్, కనిగిరి నియోజకవర్గ లీగల్ సెల్ అధ్యక్షులు ఆర్.సుభాష్ చంద్రబోస్, జిల్లా లీగల్ సెల్ మీడియా కోఆర్డినేటర్ నల్లూరి అవినాష్, ఉడత రవికుమార్, బొడ్డు భాస్కర్, కాంద్రా నరసింహారావు, పరిటాల సురేష్, ఎం.ప్రేమ లీలావతి, బి.వెంకటేశ్వర్లు, జే.రాజు, మోరుబోయిన వంశీ, పోకూరి కోటయ్య, ఓలేటి వెంకటేశ్వరరావు, స్వర్ణ రవీంద్రబాబు, జి.శ్రీనివాసరావు, ఎస్ మాలకొండ రెడ్డి, షేక్ నాయబ్ రసూల్, ఏ.రవిచంద్ర, గల్లా గోవిందు, పి.సుబ్బారావు, వై.బాల నారాయణ, జి. సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

## వైద్య రంగంలో విప్లవం సృష్టించాం

### ప్రజలకు అవగాహన కల్పించేలా ప్రణాళిక సిద్ధం చేయండి - రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని



వైద్య రంగంలో విప్లవం సృష్టించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికే దక్కుతుందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని పేర్కొన్నారు. చంద్రమౌళినగర్ ప్రధాన రహదారిలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పశ్చిమ నియోజకవర్గ కార్యాలయంలో ఆదివారం మంత్రి విడదల రజిని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ డాక్టర్స్ సెల్ నాయకులతో ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి విడదల రజిని మాట్లాడుతూ పేద ప్రజలకు మంచి వైద్యం పూర్తి ఉచితంగా, అత్యంత వేగంగా, మరింత నాణ్యంగా అందాలనేది ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి స్వప్నమని పేర్కొన్నారు. ఆ కలను నెరవేర్చుకునేవిధంగా పరిపాలన కొనసాగించారని తెలిపారు. ఏకంగా రూ.17వేల కోట్లతో ఆస్పత్రులను అభివృద్ధి చేస్తున్న ఘతన తమ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ఏకంగా 10వేలకుపైగా వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌లు నిర్మించామని, కొత్తగా వేలాదిగా యూపీహెచ్‌సీ, పీహెచ్‌సీ, సీహెచ్‌సీ, జిల్లా ఆస్పత్రులు, ఏరియా ఆస్పత్రులను నిర్మించామని చెప్పారు. ఉన్నవాటిని పూర్తి గా ఆధునికీకరించామన్నారు. ఏకంగా 17 ప్రభుత్వ వైద్య కళాశాలలను నిర్మిస్తున్నామని పేర్కొన్నారు. వైద్య ఆరోగ్య శాఖ చరిత్రలో 53వేలకుపైగా నియమాకాలు చేపట్టిన తొలి ప్రభుత్వంగా తమ ప్రభుత్వం చరిత్ర సృష్టించిందని వెల్లడించారు.

### వైసీపీ ప్రభుత్వం వస్తేనే పదిలంగా ప్రజల ఆరోగ్యం

మరోసారి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే పేదల ఆరోగ్యం పదిలంగా ఉంటుందని మంత్రి పేర్కొన్నారు. ఆరోగ్యశ్రీ బలోపేతం, ఆరోగ్య ఆసరా, ఫ్యామిలీ డాక్టర్, జగనన్న ఆరోగ్య సురక్ష, వైఎస్సార్ కంటి వెలుగు... ఇలా ఎన్నో కార్యక్రమాలు అమలు చేస్తూ ప్రజలకు వైద్యాన్ని ఇంటివద్దకు చేర్చిన గొప్ప పరిపాలన జగనన్న వల్లనే సాధ్యమవుతుందన్నారు. ఇలాంటి గొప్ప ప్రభుత్వాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి వైద్యుడిపై ఉందని చెప్పారు. వైద్య ఆరోగ్య రంగంలో మనం చేస్తున్న విప్లవాత్మక సంస్కరణలకు తొలి సాక్షులు వైద్యులేనని తెలిపారు. వైద్యులంతా జగనన్న చేస్తున్న గొప్ప గొప్ప కార్యక్రమాలను ప్రచారం చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. ప్రజలకు మంచి వైద్యం అందాలంటే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందన్నారు. అందుకే ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేయాలని పిలుపునిచ్చారు.

### వైద్య రంగానికి పెద్దపీట: డాక్టర్స్ సెల్ అధ్యక్షులు షేక్

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ డాక్టర్స్ సెల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ వై.షేక్ మాట్లాడుతూ వైద్య రంగానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పెద్ద పీట వేశారని వెల్లడించారు. జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా ఇంటింటికి సర్వే చేసి, ప్రతి ఇంట్లో ఉన్న ఆరోగ్య సమస్యలు తెలుసుకుని, పరీక్షలను నిర్వహించి, చికిత్స చేసి, ఉచితంగా మందులు కూడా పంపిణీ చేసిన మనసున్న ప్రభుత్వం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమని తెలిపారు. డాక్టర్స్ సెల్ ఉపాధ్యక్షులడ డాక్టర్ బాలకృష్ణ మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ఎంతోమంది పేద ప్రజలకు ఉచితంగా మంచి వైద్యం అందుతున్నదని వెల్లడించారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు డాక్టర్ కోటేశ్వరరావు, గుంటూరు కార్పొరేషన్ డాక్టర్స్ సెల్ అధ్యక్షుడు డాక్టర్ షాషావలి, ఉపాధ్యక్షుడు డాక్టర్ యాస్మిన్, డాక్టర్ కరిష్మా, ప్రియదర్శిని, ఆదిత్య మణి, పార్టీ డాక్టర్స్ విభాగానికి చెందిన పలువురు డాక్టర్లు పాల్గొన్నారు.

## వేమూరులో బీజేపీ ప్రజా పోరు ప్రచార యాత్ర



వేమూరు(భట్టిప్రోలు),మేజర్ న్యూస్: కేంద్రంలో బిజెపి ప్రభుత్వం పేద వర్గాల సంక్షేమం కోసం అనేక పథకాల ద్వారా ఆదుకుంటుందని బాపట్ల జిల్లా బిజెపి పార్టీ ఉపాధ్యక్షుడు ముందా జనార్దన్ రావు తెలియజేశారు.బిజెపి పోరుబాట కార్యక్రమంలో భాగంగా ఆదివారం వేమూరు,బలిజేపల్లి, చావలి,పెరవలి,పెరవలి పాలెం, జంపని గ్రామాల్లో పోరుబాట యాత్ర నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అందిస్తున్న వేనన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర పథకాలను కూడా తమ పథకాలుగా చెప్పుకుంటూ ప్రజలను మోసం చేస్తుందని విమర్శించారు. ముఖ్యంగా విద్యార్థుల కోసం అందిస్తున్న ఫీజు రియంబర్స్మెంట్ కేంద్ర ప్రభుత్వం అధిక భాగం అందిస్తున్నదన్నారు.ప్రజలు వాస్తవాలు తెలుసుకొని మోడీ ప్రభుత్వానికి అండగా ఉండాలని విజ్ఞప్తి చేశారు.కార్యక్రమంలో బిజెపి నాయకులు బొల్లెద్దు గోపీనాథ్,సుగ్గణ గణేష్,గల్లా వెంకట కోటేశ్వరరావు,అద్దేపల్లి రాఘవులు, మురుగుడు శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

## బీసీ లను నిండా ముంచిన వైకాపా ప్రభుత్వం

-జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు యార్లగడ్డ గోపి.



వేమూరు(భట్టిప్రోలు),మేజర్న్యూస్: రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వం ఏర్పడిన తరువాత అన్ని వర్గాలు ప్రత్యక్షంగా,పరోక్షంగా దెబ్బతిన్నారని, ముఖ్యంగా బీసీలు ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా వెనకబడిపోయారని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఓబీసీ ఛైర్మన్ యార్లగడ్డ గోపి విమర్శించారు. గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు బీసీ కార్పొరేషన్ చైర్మన్ లకు క్యాబినేట్ హెూదా కల్పించేవారని,ఓబీసీ లలో వెనుకబడిన వర్గాల ప్రజలకు బీసీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడి రుణాలు మంజూరు చేసి వారిని ఆర్థికంగా అభివృద్ధి చేసేవారని తెలియజేశారు.కానీ వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన పిదప ఒక్కటిగా ఉన్న బీసీ కార్పొరేషన్ ను 54 కార్పొరేషన్లుగా విభజించి అయా కార్పొరేషన్ చైర్మన్ లకు కనీసం కూర్చుంటానికి కుర్చీలను కూడా ఇవ్వకుండా బీసీలను దగా చేశారని విమర్శించారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో 25 ఏళ్లుగా 34 శాతం ఉన్న బీసీ రిజర్వేషన్లను 24 శాతానికి తగ్గించి రాజ్యాంగబద్ధ బీసీ పదవుల్లో 10 శాతం కోత విదించారాన్ని ఇది చాలా దుర్మగమైన చర్య అని గోపి అన్నారు.వైకాపా బీసీ నేత జంగా కృష్ణమూర్తి కి సీఎం అపాయింట్మెంట్ కోసం 6 నెలలుగా వేచి చూడాల్సి వచ్చిందంటే ఆ సామాజిక వర్గం పట్ల వారికున్న చిత్తశుద్ధి ఎమిటో అర్థం అవుతుం దన్నారు.బీసీలు ఆర్థికంగా,సామాజికంగా మరియు రాజకీయంగా ఎదగడం ఒక్క కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమని తెలియజేశారు.కావున రానున్న సార్వత్రిక ఎన్నికలలో బీసీలు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

## ఎన్ సి సి విద్యార్థులకు సర్టిఫికెట్లు



రేపల్లె, మేజర్న్యూస్: మౌంట్ ఫోర్ట్ పాఠశాల నందు ఎన్ సి సి శిక్షణ పొందిన విద్యార్థులకు ఏ గ్రేడ్ సర్టిఫికెట్లు అందజేసినట్లు ప్రిన్సిపాల్ కిరణ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శిక్షణ పొందిన విద్యార్థులకు వ్రాత పరీక్ష, డ్రిల్ల్ టెస్ట్ నిర్వహించినట్లు చెప్పారు. గత రెండు సంవత్సరాలుగా శిక్షణ తీసుకున్న విద్యార్థులకి ఎన్ సిసి 22-ఆంధ్ర బెటాలియన్, తెనాలి నుండి వచ్చిన అధికారుల సమక్షంలో సర్టిఫికెట్లు అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో లెఫ్టెంట్ కల్నల్ మహేష్ నాయక్ సుబేదార్ జ్యోతి సింగ్, హవల్ దార్ చరణ్ సింగ్, సి. హెచ్.ఎం. జితేంద్ర కుమార్, నాయక్ విక్రమ్ కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పాదయాత్ర చేసిన రాజశేఖర్ ను అభినందించిన మాజీమంత్రి



వేమూరు(భట్టిప్రోలు),మేజర్న్యూస్: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వేమూరు నియోజకవర్గం నుండి టిడిపి అభ్యర్థి మాజీమంత్రి నక్కా ఆనందబాబు ఘన విజయం సాధించాలని కోరుకుంటూ గత వారంలో తెనాలి వైకుంతపురం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం నుండి, అన్నవరం శ్రీసత్యదేవుని ఆలయం వరకు పాదయాత్ర చేసిన టిడిపి అభిమాని వేమూరు వాసి కారుమంచి రాజశేఖర్ ను ఆదివారం నక్కా ఆనందబాబు అభినందించి సత్కరించారు. గుంటూరులో క్యాంపు కార్యాలయంలో రాజశేఖర్ ఆనంద్ బాబును కలిశారు.తమ గెలుపు కోసం అన్నవరం సత్యనారాయణ స్వామికి పూజ జరిపించినట్లు తెలిపాడు.అందుకు ఆనందపడ్డ నక్కా ఆనందబాబు అతనిని అభినందిస్తూ ఘనంగా సత్కరించారు.కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కోగంటి విశ్వం,బాపట్ల జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు దొప్పలపూడి సుధాకర్,పార్టీ నాయకులు యనమల అనిత, నిజాంపట్నం సత్యనారాయణ, నల్లూరి బుజ్జిబాబు,తదితరులు పాల్గొన్నారు.

## జనసేన ఆధ్వర్యంలో మన వంతెన మన నిరసన కార్యక్రమం



నిజాంపట్నం, మేజర్న్యూస్ : మండలంలోని చెక్క వారి పాలెం కి వంతెన పనులు మొదలుపెట్టి పూర్తి చేయాలని వంతెన వల్ల గ్రామ ప్రజల రాకపోకులకు ఇబ్బందులు తొలుగుతాయని జనసేన పార్టీ నాయకుడు కొనపురెడ్డి తెలిపారు. ఆదివారం జనసేన నాయకుల ఆధ్వర్యంలో మన వంతెన మన నిరసన కార్యక్రమం గ్రామ ప్రజలు మహిళలు ప్రకార్డులు పట్టుకొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు మాట్లాడుతూ ఈ వంతెన 18 సంవత్సరాల నుండి నిర్మించకుండా ప్రభుత్వాలు, పాలకులు కాలయాపన చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా మా మొర ఆలకించి వంతెన నిర్మాణ పనులు ప్రారంభించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కొనపురెడ్డి, జగదీష్ మిరియాల సుధాకర్, చెక్క మార్కండేయులు, జనసేన నిజాంపట్నం మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కార్యవర్గ సభ్యులు పుప్పాల వెంకటరమణ, కొక్కు సాంబయ్య గోపి పోతురాజు ,లంకోజి రాఘవయ్య, డేగల సామిల్, పెద్ద సంఖ్యలో మహిళలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో రాక్షసి పాలన సాగుతుంది: గూడపాటి



చెరుకుపల్లి, మేజర్న్యూస్: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో రాక్షస పరిపాలన సాగిస్తుందని టిడిపి రాష్ట్ర కార్యదర్శి గూడపాటి శ్రీనివాసరావు అన్నారు. రేపల్లె శాసనసభ్యులు అనగాని సత్యప్రసాద్ ఆదేశాలతో మండలంలో గుల్ల పల్లి, బలుసులపాలెం పంచాయతీలలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమాన్ని టిడిపి జనసేన నాయకులు కలిసి నిర్వహించారు. గ్రామాల్లో ప్రతి ఇంటింటికి వెళ్లి పథకాలను వివరిస్తూ తెలుగుదేశం వైపు వచ్చేలా మండల నాయకులు ప్రచారం చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్రాన్ని పట్టి పీడిస్తున్న జగన్మోహన్ రెడ్డిని టిడిపి జనసేన రాష్ట్ర ప్రజలు కలిసి ఇంటికి పంపాలని అయినా అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మల్లాది రామకృష్ణ, బాపట్ల పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ తాత ఏడుకొండలు, బాపట్ల పార్లమెంటరీ పార్లమెంట్ తెలుగు యువత అధ్యక్షులు ఉప్పాల సాంబశివరావు, రేపల్లె పొలిటికల్ మేనేజర్ పూషడపు కుమారస్వామి, కేసన రామకృష్ణ, మం డల జనసేన పార్టీ ఉపాధ్యక్షులు పృథ్వి, మండల తెలుగు యువత అధ్యక్షులు కాటూరి నాగేశ్వరరావు, ఎల్ గుడార వెంకయ్య, గోగినేని వసుధ, వంగర చక్రవర్తి, బట్టు సుధాకర్, తాతా సీతయ్య, మాజీ ఎంపీటీసీ ఎర్రశెట్టి శ్రీనివాసరావు, పేరం శంకర బాబు, నాగుల పున్నారావు, వీరంకి వెంకట శివ, రావూరి అప్పయ్య, వేము సోమయ్య, గాదే సాంబశివరావు, ఈ ఊరు దుర్గాప్రసాద్, వేము మోహన్ బాబు, ఏనుగుల కోటేశ్వరరావు, దాసరి శ్రీనివాసరావు, గోపాలం చంద్రం, కామినేని కిట్టయ్య, అక్కల రామసుబ్బారెడ్డి, ఈ ఊరి కృష్ణారావు, సొంటి కోటయ్య, సొంటి సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ కార్యకర్త టీడీపీ లో చేరిక



రేపల్లె, మేజర్న్యూస్: రేపల్లె మండలం మోర్లవారిపాలెం పంచాయితీ కి చెందిన వైస్సార్సీపీ కార్యకర్త పడమటి గంగయ్య ఆదివారం తెలుగుదేశం పార్టీ నాయకులు అనగాని శివప్రసాద్ సమక్షంలో తెలుగుదేశం పార్టీ లో చేరారు. వీరికి అనగాని పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల పార్లమెంట్ ఆర్గనైజింగ్ కార్యదర్శి తాత ఏడుకొండలు, డాక్టర్ పూర్ణానంద్,మాజీ సర్పంచ్ మోర్ల అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

## వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సాయం



దొనకొండ, మేజర్న్యూస్: మండలంలోని బాధాపురం పంచాయతీలో విద్యుత్ ప్రమాదానికి గురై చికిత్స పొందుతున్న బందెల చరణ్ను అలాగే మండలంలోని పడమర వెంకటాపురం గ్రామానికి చెందిన చెట్లూరి నాసరయ్య రోడ్డు ప్రమాదానికి గురై చికిత్స పొందుతున్న వారిద్దరిని దొనకొండ మండల యువ నాయకులు వీరప్పనేని వెంకన్న చౌదరి పరామర్శించి వారి వైద్య ఖర్చుల నిమిత్తం ఒక్కొక్కరికి పదివేల రూపా యలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో తోట కోటేశ్వరరావు, వైకే చౌదరి, సింగమనేని హనుమంతు, బోయపాటి సుబ్బయ్య, విప్పర్ల శేషు, పులిమి శివ, తెల్లమేకల నాగరాజు, కోటేశ్వరరావు, చైతన్య, మరియదాసులు పాల్గొన్నారు.

## ఎంపీజే రాష్ట్ర అధ్యక్షులుగా షేక్ అబ్దుల్ రజాక్ ఏకగ్రీవ ఎన్నిక



మార్కాపురం, మేజర్న్యూస్: విజయవాడలో యంపిజే ఫౌండర్ మెంబర్స్ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఫౌండర్ మెంబర్లు పాల్గొని మూవ్మెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ రాష్ట్ర అధ్యక్షులుగా షేక్ అబ్దుల్ రజాక్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అబ్దుల్ రజాక్ మాట్లాడుతూ తనకు అప్పజెప్పిన ఈ బాధ్యతను పూర్తి స్థాయిలో న్యాయం చేసి సమాజంలో శాంతి, సాహృద్భావ వాతావరణాన్ని కల్పించెందుకు ప్రయత్నిస్తానని, అందరికీ న్యాయం అందించేందుకు ప్రయత్నం చేస్తానని తెలిపారు. ఇతను యంఎజే సంస్థలో పట్టణ, జిల్లా, రాష్ట్ర స్థాయిలో వివిధ బాధ్యతలను నిర్వహిస్తూ అంచెలంచెలుగా నేడు రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలను చేపట్టారు. ఈ సందర్భంగా యంపిజే నాయకులు, స్నేహితులు, సన్నిహితులు అభినందనలు తెలిపారు.

# టీడీపీ,జనసేన తోనే భావితరాలకు భవిష్యత్



రేపల్లె, మేజర్న్యూస్: తెలుగుదేశం పార్టీతోనే భావితరాలకు భవిష్యత్ ఉంటుందని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గూడపాటి శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని మోర్లవారిపాలెం, మొరతోట గ్రామలలో బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంను పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రతి ఇంటికి సూపర్ సిక్స్ కరపత్రాలు పంచుతూ మహాశక్తి పథకాలను వివరించారు. ఈ సందర్భంగా గూడపాటి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళా సంక్షేమ పథకాల క్రింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 3 గ్యాస్ సిలిండర్లు, తల్లి వందనం కింద ప్రతి విద్యార్థి కి ఏడాదికి రూ.15,000 లు, ఆడబిడ్డ నిధి కింద నెల నెల రూ.1,500 లు అందించటం జరుగుతుందన్నారు. రైతులకు అన్నదాత పథకము కింద ఏడాదికి రూ.20 వేలు, ఇంటింటికి కుళాయిలు, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ప్రతినెలా రూ.3000 లు ఉద్యోగం వచ్చే వరకు అందిస్తామని హామీ ఇచ్చారు. యువత కు ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పనకు కృషి, అలాగే పేదలను అభివృద్ధిలోకి తీసుకెళ్లే పూర్ టు రిచ్ పథకము, బీసీ సంరక్షణ చట్టం, తదితర పథకాల గురించి ఇంటింటికి వివరించారు. బటన్ నొక్కి ప్రజలను నెత్తిన పన్నుల బాదుడు చేస్తున్న ముఖ్యమంత్రి జగన్ ను వచ్చే ఎన్నికల్లో బటన్ నొక్కి గద్దె దింపాలని గ్రామ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు అనగాని శివ ప్రసాద్, తాత ఏడుకొండలు మాజీ సర్పంచ్ అంజయ్య, శ్రీనివాసరావు,డాక్టర్ పూర్ణానంద్, వాకా వెంకటేశ్వరరావు, ధర్మ తేజ, తదితరులు పాల్గొన్నారు.

# యువత భవిష్యత్తును నాశనం చేసిన జగన్



నిజాంపట్నం, మేజర్న్యూస్: రాష్ట్రంలో యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేకుండా వారి జీవితాలలో చలగాటమాడిన ఏకైక ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పంతానిమురళిదర్ రావు, జడ్పిటిసి సభ్యులు టిడిపి నాయకుడు నర్రా సుబ్బయ్యలు ఆరోపించారు.ఆదివారం మండలంలోని బావాజీ పాలెం పంచాయితీ లోనే తోటకూర వారి పాలెం, అధవల గ్రామాలలో ఆదివారం బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. . ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి టీడీపీ, జనసేన ఉమ్మడి మేనిఫెస్టో సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి కులాలు, ప్రాంతాలు మధ్య చిచ్చు పెడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మూడు రాజధానుల పేరుతో ఉన్న రాజధానిని సర్వనాశనం చేశారని ఆరోపించారు.ఈ వైకాపా ప్రభుత్వం ఎస్సీ ,ఎస్టీ, ముస్లిం మైనార్టీలపై దాడులు నిర్వహించటం రేపల్లె నియోజకవర్గంలో వైకాపా ప్రభుత్వం చేసిన అభివృద్ధి ఏమీ లేదన్నారు. టిడిపి, జనసేన, కలయి కతో రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నీ, రేపల్లె నియోజకవర్గం లో ఎమ్మెల్యేగా అనగానిసత్య ప్రసాద్ ను గెలిపించుకుంటే మన రాష్ట్రంతో పాటు రేపల్లె నియోజకవర్గం కూడా అభివృద్ధి చెందుతుందని వారు తెలియజేశారు. బావాజీ పాలెం పంచాయితీ ప్రజలు టిడిపి జనసేన నాయకులకు స్వాగతం పలికి బ్రహ్మరథం పట్టారు. ఈ కార్యక్రమం బావాజీపాలెం గ్రామ పార్టీ అధ్యక్షుడు షేక్ రెబ్బాని, జిలాని , కాటూరి శ్రీరామంమూర్తి,ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఓగిబోయిన వెంకట్ యాదవ్, సీనియర్ నాయకుడు బొమ్మి డి రామకృష్ణ, దండుప్రోలు వెంకటేశ్వరరావు, నాయుడు గోపి, కేశన ఎల్లారయ్యా, ఎల్లయ్య, మరక ముసలయ్య, కూచిపూడి మోహన్ రావు, సొంటి శ్రీనివాసరావు, ఖాదర్ బాబు, ఇమ్రాన్ ఖాన్, ఆకాశం వెంకటేశ్వరరావు, గాలి మురళీకృష్ణ, గాలివాసు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతన పరీక్ష కేంద్రం ఏర్పాటు



తాళ్లూరు, మేజర్న్యూస్: స్థానిక ఊటుకూరు కోటయ్య జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ విద్యార్థులకు నూతన పరీక్ష కేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది. గతంలో పరీక్షా కేంద్రంగా కొనసాగుతున్న కాలేజీని విద్యార్థుల సంఖ్య తగ్గటంతో పరీక్షా కేంద్రాన్ని రద్దు చేశారు. మరలా ఈ సంవత్సరం నూతనంగా పరీక్ష కేంద్రానికి అనుమతించినట్లు కళాశాల ప్రిన్సిపాల్, జిల్లా పరీక్షల నిర్వహణ బోర్డు కమిటీ మెంబర్ కె.ఆంజనేయులు తెలిపారు. మార్చి1 నుండి 18వ తేదీ వరకు జరిగే ఇంటర్మీడియట్ పరీక్షల్లో తాళ్లూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు, తాళ్లూరు కేజీబివి విద్యార్థులు, ముండ్లమూరులోని కేజీబీవీ విద్యార్థులు ఈ పరీక్ష కేంద్రంలో పరీక్ష రాయనున్నట్లు వారు తెలిపారు. పరీక్షలకు సంబంధించి కాలేజీలో సీసీ కెమెరాలు మంచినీటి వసతి, నాడు- నేడు ద్వారా మరుగుదొడ్లు ఏర్పాటు చేయడం జరిగింది. గతంలో పరీక్ష కేంద్రం రద్దు కావడం వలన బాలికలు దర్శిలో పరీక్షలు రాయవలసి వచ్చేది దీనివల్ల వారు చాలా ఇబ్బందులు పడుతుండేవారు. దీన్ని గమనించిన గ్రామ పెద్దలు, ఆర్.ఐ.ఓ, ఆర్.జె.డి ఆడపిల్లలను దృష్టిలో ఉంచుకొని, వారు మానసిక ఒత్తిడికి గురికాకుండా ఉండేందుకు స్థానికంగా పరీక్షా కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగింది ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు ఈ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, 9 గంటల తర్వాత వచ్చిన వారిని పరీక్షా కేంద్రానికి అనుమతించడం జరగదన్నారు. మొత్తం 200 మంది విద్యార్థులు ఈ పరీక్షా కేంద్రంలో పరీక్షలు రాయడం జరుగుతుందని చీఫ్ వై.గురవయ్య, డివో వి.సుబ్బయ్య తెలిపారు. పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకున్నట్లు వారు తెలిపారు.

# శ్రీనారాయణస్వామి దేవస్థానంలో విశేష పూజలు



సి.ఎస్.పురం, మేజర్న్యూస్: ప్రసిద్ధి గాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీమి ట్టపాలెం నారాయణస్వామి దేవస్థానం నందు ఆదివారం విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం దేవస్థానం ఆవరణలో ప్రత్యేకంగా అలంకరించిన పీఠంపై స్వామివారికి పంచామృత ఫలాభిషేకం పూజలు నిర్వహించి అనంతరం స్వామి వారి మూలవిరాట్టు, ఇతర దేవతామూ ర్తులను పట్టువస్త్రాలు పూలమాలలతో అలంకరణ చేసి దేవస్థానం అర్చకులు యం.సత్యనారాయణశర్మ, యం.ప్రసాదుశర్మల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. అనం తరం దేవస్థానం కళామండపం లో గోమాతను పూజించి గోపూజా కార్యక్ర మం నిర్వహించి తదుపరి దేవస్థానం వారి అధ్వర్యంలో భక్తులతో కలిసి స్వామివారికి మేళతాళాలతో ప్రదక్షి ణలు నిర్వహించి మహానైవేద్యం సమ ర్పించి కర్పూర హారతులు ఇచ్చారు. అనంతరం దేవస్థానం ఆధ్వర్యంలో దాతల సహకారంతో భక్తులకు భోజన వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాల్లో దేవస్థానం కార్యనిర్వహణాధికారి యం. నరసిం హంబాబు, వ్యవస్థాపక చైర్మన్ కొమ్మినేని చినఆదినారాయణ, నల్లమ డుగుల యంపిటిసి ముడుమాల ఆర్.నారాయణరెడ్డి, సంగిశెట్టి శ్రీనివాస్, దేవస్థానం సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా గ్రూప్ 2 పరీక్షలు



బాపట్ల,మేజర్న్యూస్ : జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు గ్రూప్ 2 స్క్రీనింగ్ పరీక్షా కేంద్రాల వద్ద ఏర్పాట్లను పరిశీలించిన అడిషనల్ ఎస్పీ.ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ వారు ఫిబ్రవరి 25న ఆదివారం నిర్వహించిన గ్రూప్-2 స్క్రీనింగ్ పరీక్షలకు బాపట్ల జిల్లా వ్యాప్తంగా మొత్తం 25 పరీక్షా కేంద్రాలు ఉన్నవి, జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ పి.మహేష్ బాపట్ల పట్టణంలోని అగ్రికల్చర్ కళాశాల, వేటపాలెం పరిధిలో ఉన్న సెయింట్ ఆన్స్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో ఉన్న పరీక్షా కేంద్రాలను స్వయంగా సందర్శించి భద్రత ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు పలుసూచనలు చేశారు జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బంది ప్రతి ఒక్క అభ్యర్థిని క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాతే పరీక్షా కేంద్రంలోకి అనుమతించారు. మాల్ ప్రాక్టీస్, చెడు ప్రవర్తన, తదితర అంశాలకు తావు లేకుండా పారదర్శకంగా పరీక్షలు జరిగేలా పటిష్ట చర్యలు తీసుకున్నారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలుచేసి ప్రజలు ఎవరు గుమిగూడకుండా చర్యలు తీసుకున్నారు. పరీక్షా కేంద్రాల దగ్గరలో ఉన్న జిరాక్స్ షాపులు, ఇంటర్నెట్ సెంటర్ లను మూయించి సజావుగా పరీక్షలు జరిగే విధంగా చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా మొత్తం 25 పరీక్షా కేంద్రాలలో 7,671 మందికి గాను 6282 మంది అభ్యర్థులు గ్రూప్-2 స్క్రీనింగ్ పరీక్షలకు హాజరైనారని, వారు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేవిధంగా మొత్తం 243 మంది పోలీసులతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. వీరిలో ముగ్గురు డిఎస్పీలు 16 మంది సిఐ లు, 25 మంది ఎస్.ఐ లు, 31 మంది మహిళా పోలీస్ సిబ్బంది ఉన్నారన్నారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకున్నామన్నారు. తద్వారా ఎటువంటి అవకతవకలకు తావు లేకుండా జిల్లాలో గ్రూప్-II స్క్రీనింగ్ పరీక్షలు సమర్ధవంతంగా నిర్వహించారు. జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బంది అందరు సమిష్టిగా కృషి చేసి సమర్ధవంతంగా విధులు నిర్వహించడం వలన ఎటువంటి అవకతవకలకు తావు లేకుండా జిల్లాలో గ్రూప్-II స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించగలిగామన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పోలీస్ అధికారులు, సిబ్బందిని అభినందించినారు.

## నేర చరిత్ర ప్రకటించాలి: రాష్ట్ర ఎన్నికల కన్వీనర్ పీసీ సాయిబాబు



బాపట్ల టౌన్,మేజర్న్యూస్: ప్రస్తుతం అన్ని రాజకీయ పక్షాలు అభ్యర్థుల ఎంపిక కసరత్తులో తలమునకలుగా ఉన్నాయి. నాయకులు గెలుపు గుర్రాల అన్వేషణలో క్షణం తీరిక లేకుండా గడుపుతున్నారు.ఈ నేపథ్యంలో అనేక రాజకీయ పక్షాలు నేర చరిత్ర గల అభ్యర్థులను కూడా ఎంపిక చేయడానికి సిద్ధపడుతున్నాయి.నేర చరిత్ర కలిగిన అభ్యర్థులను ఎంపిక చేసిన రాజకీయ పక్షాలు ప్రజలకు ఆ అభ్యర్థుల వివరాలు వెల్లడి చేయవలసి ఉంది. సుప్రీం కోర్టు మరియు ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం నేర చరిత్ర కలిగిన అభ్యర్థులను ఎందుకు ఎంపిక చేయవలసి వచ్చిందో ఆ కారణాలను రాజకీయ పక్షాలు బహిరంగంగా ప్రకటించాలి. ప్రజలకు అభ్యర్థుల గురించి అన్ని వివరాలు తెలుసుకునే హక్కు ఉంది. రాజకీయ పక్షాలు నేర చరిత్ర కలిగిన అభ్యర్థుల గురించి తమ పార్టీ వెబ్సైట్లోనే కాకుండా సోషల్ మీడియాలో మరియు స్థానిక పత్రికలలో ప్రజలకు తెలిసేలా వివరాలు తెలియ చేయాల్సిన బాధ్యత పార్టీలపై ఉంది. నేర స్వభావం, కేసు నంబరు విధిగా పేర్కొనాలి. ఈ పత్రికా ప్రకటన అభ్యర్థిని ఎంపిక చేసిన 48 గంటల లోగా లేదా నామినేషన్ తేదీకి రెండు వారాలు ముందు గానీ ఏది ముందయతే ఆ గడువులోగా ఇవ్వవలసి ఉంటుంది అని తెలియజేశారు.

## వెల్లటూరులో ఎన్ సి సి విద్యార్థుల కవాతు



భట్టిప్రోలు,మేజర్న్యూస్: మండలంలోని వెల్లటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఆదివారం ఎన్ సి సి విద్యార్థులచే ఫ్లాగ్ మార్చ్ శిక్షణ నిర్వహించ బడింది.ఈ ప్రత్యేక శిక్షణను ఎన్ సి సి అధికారి కొండపల్లి కుటుంబరావు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సుమారు 35 మంది(ఆరు నుండి పది తరగతులకు చెందిన)ఎన్సిసి క్యాడేట్స్ పాల్గొనుట జరిగినది.2023-24 విద్యా సంవత్సరపు అంతిమ శిక్షణా కార్యక్రమం ఇదేనని,ఈ విద్యార్థులంతా తాము నేర్చిన పోరాట నైపుణ్యాలను,రేపల్లె మండలం పేటేరు లోని మాం కుఫర్ ఉన్నత పాఠశాల యందు నిర్వహించ నున్న వార్షిక పరీక్షలో ప్రదర్శించనున్నారని ఆయన తెలియజేశారు.అక్కడ ఎన్సిసి క్యాడెట్లకు ఉపయోగపడే రాత పరీక్షల సామాగ్రి మరియు రిఫ్రెష్మెంట్లను సమకూర్చటంలో తగిన(ఆర్థిక)చేయూత అందించిన విశ్రాంత ఉపాధ్యాయుడు పలగాని గోవిందరాజులు మరియు పాఠశాల జీవశాస్త్ర ఉపాధ్యాయుడు కే.శివరామకృష్ణ లకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ



ఉలవపాడు, మేజర్న్యూస్: బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం మండలంలోని కరేడు పంచాయతీ ఉప్పరపాలెంలో కందుకూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ఇంటూరి. నాగేశ్వరరావు ఆదివారం సాయంత్రం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి తిరుగుతూ భవిష్యత్తు గ్యారెంటీ కరపత్రాలు పంపిణీ చేశారు. ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు, అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. నాగేశ్వరరావు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి రూపంలో దరిద్రాన్ని తీసుకొచ్చి ముఖ్య మంత్రి సీట్లో కూర్చో పెట్టామని,ఒక ఛాన్స్ ఇచ్చిన దానికి ఫలితంగా రాష్ట్రాన్ని సర్వనాశనం చేశాడని విమర్శించారు.మహిళలు, యువకులు, రైతులు, వ్యాపారులు, ఉద్యోగులు, చేతివృత్తుల వారు ఇలా అన్ని వర్గాల ప్రజలను నిలువునా ముంచేసిన ఘనత జగన్మోహన్ రెడ్డికే దక్కిందన్నారు. మండలంలో చెరువుల అభి వృద్ధిలో అవినీతి, ఇసుక దోపిడీ, మత్స్యకారులకు బెదిరింపులు, తీర ప్రాంతంలో దందాలు అనేక అక్రమాలలో వైసిపి నేతల హస్తం స్పష్టంగా కనిపిస్తుందన్నారు. కొంతమంది అధికారులు కూడా అక్రమాలకు వంతపాడడం సరికాదని హెచ్చరించారు.రాబోయే తెలుగుదేశం, జనసేన ప్రభుత్వంలో ఉప్పరపాలెం గ్రామంలో అన్ని సమస్యలు పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు.

## నరేంద్రవర్మకు సీటుపై తెదేపా నేతలు హర్షం



కర్లపాలెం,మేజర్న్యూస్: తెలుగుదేశం, జనసేన కూటమి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థిగా వేగేసన నరేంద్రవర్మను ఖరారు చేయటంపై కర్లపాలెం మండల తెదేపా నేతలు హర్షం వ్యక్తం చేశారు. నరేందరవర్మను భారీ మెజార్టీతో గెలిపించేందుకు గ్రామ స్థాయినుంచి సమిష్టిగా పనిచేద్దామని నిర్ణయించారు. అనంతరం మిఠాయిలు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో నక్కల వెంకట స్వామి , ఏపూరి భూపతిరావు , పిట్ల వేణుగోపాల్ రెడ్డి , పిట్ల వసంతరెడ్డి ,షేక్ బాజీ , కట్టా సుజాత , దొప్పలపూడి రాజశేఖర్ , పఠాన్ అహ్మద్ బాష ,కుమ్మరికుంట దాస్ పఠాన్ కరిముల్లా ఖాన్ ,అంగిరేకుల ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

## కష్ట పడతాం నరేంద్ర వర్మను గెలిపిస్తాం



కర్లపాలెం,మేజర్‌న్యూస్: నాయకులం ,కార్యకర్తలందరం కష్ట పడతాం వేగేశన నరేంద్ర వర్మను గెలిపించుకొంటామని మాజీ జడ్పీటీసీ గుంపుల కన్నయ్య ,మాజీ ఎంపీటీసీ బెజ్జం వెంకటేశ్వర్లు అన్నారు.తెలుగుదేశం, జనసేన పార్టీ బలపరచిన ఎమ్మెల్యే అభ్యర్థిగా ఖరారు కావడంతో హర్షం వ్యక్తం చేస్తూ నరేంద్ర వర్మను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## వైయస్ షర్మిల నాయకత్వంలో కాంగ్రెస్ బలోపేతం



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో నూతనంగా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలిగా బాధ్యతలు చేపట్టిన వైయస్ షర్మిల నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీపై నమ్మకంతో రాష్ట్రప్రజలు కాంగ్రెస్ పాలనకోసం ఎదురు చూస్తున్నారని ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరిన మండలంలోని చేర్లోపల్లి పంచాయితీ ఏకునాంపురం గ్రామానికి చెందిన నియోజకవర్గ కాంగ్రెస్ నాయకుడు ఎనుమల రమణయ్య యాదవ్ అన్నారు. ఆదివారం మండలంలోని బోయమడుగుల పంచాయితీ పరిధిలోని బాలుపల్లి, వెంకటాయచెరువు గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో ప్రజలను కలిసి రాష్ట్రంలో సంక్షేమం అభివృద్ధి కావాలంటే ఇందిరమ్మ రాజ్యం రావాలని అందులో భాగంగా ప్రజలు పిసిసి అధ్య క్షురాలు వైయస్ షర్మిల నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు మద్ద తుఇచ్చి సహకరించి అండగా నిలవాలని రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వై.రమణయ్య యాదవ్ వెంట పలువురు కాంగ్రెస్ అభిమానులు పాల్గొన్నారు.

## ప్రొటోకాల్ పాటించకుండా అవమానిస్తున్న అధికారులు: ఏఎంసీ చైర్మన్ సాల్మన్ రాజు




కనిగిరి, మేజర్‌న్యూస్: కనిగిరి నియోజకవర్గంలో జరుగుతున్న ప్రభుత్వ కార్యక్రమాలకు సంభందించి అధికారులు ప్రొటోకాల్ పాటించకుండా వివక్షత చూపుతూ అవమానిస్తున్నారని ఏఎంసీ చైర్మన్ చింతగుంట్ల సాల్మన్ రాజు ఆవేదన వ్యక్తం చేశారు. ఏఎంసీ కార్యాలయంలో ఆదివారం మాట్లాడుతూ గత ఏడాది డిసెంబర్‌లో ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ సహకారంతో సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆశీస్సులతో మాదిగ సామాజిక వర్గానికి చెందిన తనకు కనిగిరి ఏఎంసీ చైర్మన్ గా అవకాశం కల్పించారని తెలిపారు. మాదిగ సామాజిక వర్గానికి చెందిన తనను కొంతమంది రాజకీయ నాయకుల సూచనలతో ప్రభుత్వ కార్యక్రమాలకు తనను ఆహ్వానించడం లేదన్నారు. కనిగిరి పట్టణంలో శనివారం జరిగిన వార్డు వాలంటీర్ల అవార్డుల ప్రదానోత్సవంకు అధికారులు తనను ఆహ్వానించ లేదని తెలిపారు. జిల్లా కలెక్టర్ స్పందించి దీనిపై విచారణ జరిపి అధికారులు ప్రొటోకాల్ పాటించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## సివియన్ క్లబ్ ఎన్నికల అధికారుల నియామకం



ఒంగోలు, మేజర్‌న్యూస్: సివిఎన్ రీడింగ్ రూమ్ అండ్ క్లబ్‌లో ఆదివారం ఉదయం జనరల్ బాడీ మీటింగ్ నిర్వహించారు. తమ పదవీ కాలంలోని జమా ఖర్చుల వివరాల నివేదికను క్లబ్ సెక్రటరీ మొగిలి పువ్వు సత్యనారాయణ సభ్యులకు వెల్లడించారు. కోవిడ్ కారణంగా మరికొంత కాలం పాలకవర్గ కమిటీ కొనసాగిందని, తమ హయాంలో క్లబ్ లోఅనేక అభివృద్ధి కార్యక్రమాలకు కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామని ఆయన పేర్కొన్నారు. పాలకవర్గ కమిటీ పదవీకాలం ముగిసినందున సజావుగా ఎన్నికలు నిర్వహించే నిమిత్తం సీనియర్ క్లబ్ సభ్యులైన బేతంశెట్టి హరిబాబు, తోట రామస్వామి లను ఎన్నికల అధికారులుగా నియమిస్తూ జనరల్ బాడీ తీర్మానించింది. వారికి క్లబ్‌కి సంబంధించిన అన్ని రికార్డులను పాలకవర్గం అందజేసింది. ఇంతకాలం తమను ఆదరించిన క్లబ్ సభ్యులందరికీ కమిటీ సభ్యులు తమ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సమావేశంలో సివియన్ పాలకవర్గ కమిటీ అధ్యక్షులు తాతా శ్రీనివాసులు కోశాధికారి రామిరెడ్డి నితిన్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు కుర్రా ప్రసాద్ బాబు, బూచి వనమాలి, ఉన్నవ శేషుబాబు, యేసుపోగు ఏసుదాసు, తిరుమలశెట్టి శ్రీరామమూర్తి, మేనేజర్ భవనం శివారెడ్డి, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## జిల్లా గ్రంధాలయంలో 'చదవడం మాకిష్టం'



ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని జిల్లా కేంద్ర గ్రంథాలయంలో చదవటం మా కిష్టం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా ఉపగ్రంధపాలకురాలు బొమ్మల కోటేశ్వరి, మంచి కంటి వెంకటేశ్వరరెడ్డి, పి.పేరయ్య, విశ్రాంత డిప్యూటీ కలెక్టర్, చావల సుధాకర్ కలిసి పిల్లలకు కథలు చెప్పటం జరిగింది. తదుపరి పిల్లలను ఒక్కొక్కరి చేత పుస్తకాలను చదివించడం జరిగింది. తదుపరి మరో గ్రంథాలయ ఉద్యమం ఒంగోలు విభాగం వారి ఆధ్వర్యంలో వేమన శతకం అనే పుస్తకం పరిచయ కార్యక్రమం జరిగింది. ఈ ఆవిష్కరణ కార్యక్రమాన్ని జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కాసు ఆదిలక్ష్మి, విశ్రాంత డిప్యూటీ కలెక్టర్ పి.పేరయ్య నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మరో గ్రంథాలయ ఉద్యమ రాష్ట్ర కన్వీనర్ మంచి కంటి వెంకటేశ్వర రెడ్డి, ఓపిడిఆర్ రాష్ట్ర అధ్యక్షులు చావాలి సుధాకర్, డిహెచ్‌పియస్ కరవది సుబ్బారావు, విశ్రాంత ప్రిన్సిపల్ ఐ.నరసింహం, ఆర్.ఉదయ్ కుమార్, బి.సుబ్బారావు సామాజిక కార్యకర్త నున్నా ఆంజనేయులు, గాయకులు బి. మల్లికార్జున రావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపగ్రందపాలకురాలు బొమ్మల కోటేశ్వరి, గ్రంథాలయ సిబ్బంది యం.శ్రీనివాసులు, యస్.అనిల్ బాబు, యం.శివకుమారి, కుమారి స్మైలి, పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

# ఐక్యతతో పనిచేద్దాం: అన్నా రాంబాబు





మార్కాపురం, మేజర్‌న్యూస్: ఐకమత్యంతో ప్రతి ఒక్కరము కష్టపడి వచ్చే ఎన్నికలలో జగనన్నను మరలా ముఖ్యమంత్రి చేసుకుందామని మార్కాపురం నియోజకవర్గ సమన్వయకర్త గిద్దలూరు శాసనసభ్యులు అన్నా వెంకట రాంబాబు ఆదివారం పట్టణంలోని స్థానిక సెవెన్ హిల్స్‌లో జరిగిన మండల నాయకుల ఆత్మీయ సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా అన్నా రాంబాబు మాట్లాడుతూ త్వరలో జనగనున్న ఎన్నికలలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మార్కాపురం నియోజకవర్గం నుండి నన్ను పోటీ చేయమని ఆదేశించడం జరిగిందని నన్ను మార్కాపురం నియోజకవర్గ సమన్వయకర్తగా నియమించారని, వైకాపా పార్టీ కుల మతాలకు అతీతమైన పార్టీ అని, వైయస్సార్ పార్టీ మన అందరి పార్టీ అని వచ్చే ఎన్నికలలో ముఖ్యమంత్రి



వైయస్ జగన్మోహన్ రెడ్డి చేపట్టినటువంటి సంక్షేమ పథకాలు అన్నింటిని ప్రజల దృష్టికి తీసుకువెళ్లి ప్రతి ఇంటికి తిరిగి సంక్షేమ పథకాల గురించి అందరము వివరించి వచ్చే ఎన్నికలలో వైకాపా పార్టీని గెలిపించి మరలా జగన్ను ముఖ్యమంత్రి చేసుకుందామని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏపీఐఐసీ చైర్మన్, వైకాపా జిల్లా అధ్యక్షులు మార్కాపురం మాజీ శాసనసభ్యులు జంకె వెంకటరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మార్కాపురం నియోజకవర్గం నుండి అన్నా రాంబాబు పోటీ చేయడం జరుగుతుంది. అందరము ఐకమత్యంతో కలిసిమెలసి అన్నా రాంబాబు విజయం కోసం ప్రతి ఒక్కరము కృషిచేసి మరల ముఖ్యమంత్రిగా వైయస్ జగన్మోహన్ రెడ్డిని చేసుకోవటం మన అందరి బాధ్యతని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని జెడ్పిటిసిలు, ఎంపీటీసీలు, సర్పంచులు, మార్కెట్ యార్డ్ చైర్మన్ మాజీ చైర్మన్ గృహసారథులు, వైకాపా నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# ఘనంగా పాఠశాల 80 వ వార్షికోత్సవ వేడుకలు



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు తమ్మన మల్లికార్జున రావు ఉన్నత పాఠశాల 80 వ వార్షికోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా జాతీయ పతాకాన్ని భట్టిప్రోలు పిఎసిఎస్ చైర్ పర్సన్ గుమ్మడి సాంబశివరావు ఆవిష్కరించగా,ఎన్ సి సి పతాకాన్ని పోలీస్ స్టేషన్ రైటర్ సైకం నాగరాజు ఆవిష్క రించగా,పాఠశాల పతాకాన్ని కరస్పాండెంట్ పులికొండ మల్లికార్జునరావు ఆవిష్కరించారు. అనంతరం పొట్టి శ్రీరాములు సమావేశ హాలులో జరిగిన సభకు మచిలీపట్నం హిందూ కాలేజీ రిటైర్డ్ అధ్యాపకులు లక్కరాజు సత్యనారాయణ అధ్యక్షత వహించారు. వందేమాతరంతో ప్రారంభమైన సభలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చందులూరి రామకోటేశ్వరరావు పాఠశాల వార్షిక నివేదికను సభ ముందుంచారు.వక్తలు ప్రసంగించిన అనంతరం విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.పాఠశాల వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని గతంలో జరిగిన పలు పోటీలలో విజేతలైన విద్యార్థిని, విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు.ఈ సందర్భంగా దాతలు అందించిన నగదు పురస్కారాలను పాఠశాలలో అధిక మార్కులు సాధించిన విద్యార్థులకు అందించారు. పాఠశాల పూర్వ విద్యార్థి హెడ్ కానిస్టేబుల్ నాగరాజు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి సంవత్సరం పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన వారికి నగదు పురస్కారాన్ని ప్రకటించారు.ఈ కార్యక్రమంలో ముద్దా లీలా మోహన రావు, ఉపాధ్యాయులు కే కోటేశ్వరమ్మ,చెన్నా వెంకట ఉమామహేశ్వరరావు, బెల్లంకొండ శ్రీనివాస్,చేబ్రోలు శ్రీనివాసరావు, రావు, పప్పల గ్రేట్ బేర్,శ్రీ సత్యరత్న పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

# ఏఎంసీ చైర్మన్‌ను కలిసిన వైసీపీ ఇన్చార్జి దద్దాల




కనిగిరి, మేజర్‌న్యూస్: కనిగిరి ఏఎంసి చైర్మన్ చింతగుంట్ల సాల్మన్ రాజును కనిగిరి వైసీపీ ఇన్చార్జ్ దద్దాల నారాయణ యాదవ్ ఏఎంసి చాంబర్లో ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కనిగిరి నియోజకవర్గంలోని రాజకీయ పరిస్థితులపై చర్చించుకున్నారు. ఈ సందర్భంగా వైసిపి ఇంచార్జి దద్దాల నారాయణ మాట్లాడుతూ జగనన్న దళిత సామాజిక వర్గాలకు పెద్దపీట వేస్తూ బడుగు బలహీన వర్గాలకు అవకాశాలు కల్పిస్తున్నారని ప్రతి ఒక్కరం కలిసికట్టుగా పని చేసి నియోజకవర్గంలో వైసీపీ జెండా ఎగరేసి జగనన్నకు కానుకగా ఇవ్వాలని అన్నారు. అలాగే సీని యర్ న్యాయవాది, వైసీపి నాయకులు సుబ్రహ్మణ్యం, సాయిబాబా దేవస్థానం సభ్యులు ముచ్చర్ల ధర్మారావులను కలిసి తన విజయానికి సహకరించాలని దద్దాల నారాయణ కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, మున్సిపల్ వైస్ చైర్మన్ మాణిక్యరావు కనిగిరి జెడ్పిటిసి మడతల కస్తూరి రెడ్డి,మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు చింతం శ్రీను, మాజీ సింగల్ విండో చైర్మన్ మోహన్ రెడ్డి, సిరుపా గోవర్ధన్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, మాలకొండ రెడ్డి, పి.భాస్కర్, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

# చదలవాడ కృషి అభినందనీయం: డాక్టర్ కడిమిళ్ల వర ప్రసాద్



నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: కవిత్రయంలో ఒకనిగా.. ప్రబంధ పరమేశ్వరునిగా ప్రసిద్ధి చెందిన మహాకవి ఎఱ్ఱన ను ప్రబంధ యుగకర్తగా నిరూపిస్తూ ప్రముఖ కవి..పద్య సారస్వత పరిషత్తు జాతీయ అధ్యక్షులు చదలవాడ లక్ష్మీ నరసింహా రావు ప్రబంధ యుగకర్త ఎఱ్ఱాప్రగడ అనే పరిశోధనాత్మక గ్రంధాన్ని వెలువరించడం అభినందనీయమని గురుసహస్రావధాని డాక్టర్ కడిమిళ్ల వరప్రసాద్ పేర్కొన్నారు. పద్య సారస్వత పరిషత్తు ప్రకాశం జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆదివారం ఒంగోలులో బ్రాహ్మణ సేవా సమితి కమ్యూనిటీ హాలులో ఏర్పాటైన చదలవాడ లక్ష్మీ నరసింహా రావు విరచిత ప్రబంధ యుగకర్త ఎఱ్ఱాప్రగడ గ్రంథ ఆవిష్కరణ కార్యక్రమంలో డాక్టర్ కడిమిళ్ల వరప్రసాద్ పాల్గొని గ్రంథ సమీక్ష నిర్వహించారు. చదలవాడ లక్ష్మీ నరసింహా రావుకు డాక్టర్ కడిమిళ్ల వర ప్రసాద్ అభినందనలు తెలిపారు. బ్రిటానియా కంపెనీ విశ్రాంత అధికారి చదలవాడ బాబా, నాగభైరవ కళా పీఠం అధ్యక్షులు డాక్టర్ నాగభైరవ ఆదినారాయణ, నరసం రాష్ట్ర గౌరవ అధ్యక్షురాలు టి అరుణ, పద్య సారస్వత పరిషత్తు నెల్లూరు శాఖ అధ్యక్షులు పోలవరపు నరసింహా రావు, సృజన అధ్యక్షులు గాడేపల్లి దివాకర దత్తు, సృజన పూర్వ అధ్యక్షులు పుట్టంరాజు శ్రీరామ చంద్ర మూర్తి, ప్రకాశం జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు పొన్నూరు వేంకట శ్రీనివాసులు, విశ్వ కళా భారతి అధ్యక్షులు నాదెండ్ల జ్వాలా ఉమా మహేశ్వర శర్మ, అక్షర సాహితీ సమితి అధ్యక్షులు ఎంవిఎస్ శాస్త్రి తదితరులు పాల్గొని ప్రసంగించారు. పలువురు కవులు అభిమానులు సాహిత్య సంస్థల ప్రతినిధులు చదలవాడ లక్ష్మీ నరసింహా రావు దంపతులను ఘనంగా సన్మానించారు. పద్య సారస్వత పరిషత్తు ప్రకాశం జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి పింగళి పూర్ణ చంద్ర రావు,దర్శి బాల సుబ్రహ్మణ్యం, పింగళి శ్రీనివాస రావు,పింగళి రామ మోహన రావు,కె ఝాన్సీ లక్ష్మీబాయి, రావినూతల వరలక్ష్మి, జే.కామేశ్వరి, మైనంపాటి మనోరమ, చదలవాడ పాండు రంగా రావు, చదలవాడ లక్ష్మీ నారాయణ, చదలవాడ విజయ కృష్ణ తదితరులు నిర్వహణా సహకారం అందించారు. భాస్కర రావు మృదు మధురంగా పద్యాలను ఆలపించి ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో భాగంగా నిర్వాహకులు అతిధులను ఘనంగా సన్మానించారు.

## ఎయిడెడ్ నుండి ప్రైవేట్‌గా మారిన మంగమ్మ డిగ్రీ కళాశాల

ఒంగోలు, మేజర్‌న్యూస్: వివి అండ్ ఎం ట్రస్ట్ మేనేజ్ మెంట్ వారి ఆధ్వర్యంలో ఎయిడెడ్ కాలేజీగా నడుపబడుతూ ప్రస్తుత విద్యా సంవత్సరం నుండి ప్రైవేట్ డిగ్రీ కళాశాలగా మార్పు చెందిం దని, కాలేజీ డెవలప్మెంట్ దిశలో మేనేజ్ మెంట్ వారి అనుమతితో పూర్తి బాధ్య తలు స్వీకరించి, మేమే స్వంతముగా ఈ విద్యా సంవత్సరము నుండి ఆంధ్ర కేసరి విశ్వవిద్యాలయ గుర్తింపుతో మంగమ్మ డిగ్రీ కళాశాల యందు అడ్మిషన్ల ప్రక్రియ చేపడుతున్నట్లు అకడమిక్ అడ్వైజర్ గోరంట్ల చిన రామయ్య, ప్రిన్సిపల్ రంగారావులు ఒక ప్రకటనలో తెలియజేశారు.

# శనగలు ట్రాక్టర్ కారు ఢీకొని బీటెక్ విద్యార్థి మృతి

- మరొకరికి తీవ్ర గాయాలు
- ఒంగోలు రిమ్స్ ఎదుట మృతుని కుటుంబీకులు ఆందోళన



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని జరుగుమల్లి వావిలేటిపాడు గ్రామాల మధ్య సెనగల రోడ్డుతో వస్తున్న ట్రాక్టర్ ముందు వెళ్తున్న కారును దీంతో కారులో ప్రయాణం చేస్తున్న ఒకరి మృతి చెందగా మరొకరికి తీవ్ర గాయాలైన సంఘటన శనివారం రాత్రి చోటుచేసుకుంది. మృతి చెందిన వ్యక్తి జరుగుమల్లి గ్రామ తూర్పు ఎస్సీ కాలనీ చెందిన శశిధర్ బీటెక్ విద్యార్థిగా పోలీసులు గుర్తించారు. మరొకరు రక్తం గాయాలు కావడంతో ఒంగోలు రిమ్స్‌లో చికిత్స పొందుతున్నారు. ఈ ప్రమాదం కామేపల్లి నుంచి శనగలు లోడు ట్రాక్టరు టంగుటూరు స్టోరేజ్‌కు వెళుతున్న క్రమంలో ముందు వెళ్తున్న కారును అతి వేగంతో కారును ఢీకొట్టడంతో కారులో ప్రయాణం చేస్తున్న ఐదుగురికి ముగ్గురు క్షేమంగా బయటపడ్డారు. ఒకరు మృతి చెందారు. మరొకరికి తీవ్ర గాయాలైన సంఘటన చోటుచేసుకుంది. ఈ విషయం తెలుసుకున్న జరుగుమల్లి ఎస్సై వి.వెంకటేశ్వరరావు తమ సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకుని గాయాలైన ఒంగోలు నిమ్స్‌కి తరలించారు. పోస్టుమార్టం నిమిత్తం కొరకు శశిధర్ ఒంగోలు తరలించారు. ఈ విషయం తెలుసుకున్న జరుగుమల్లి తూర్పు ఎస్సీ కాలనీలో విషాదఛాయలు అలుముకున్నాయి. కాలనీ మొత్తం ఒంగోలు నిమ్స్ ఎదుట భారీగా చేరుకున్నారు. కానీ ప్రజలు మృతి చెందిన శశిధర్ కుటుంబానికి న్యాయం చేయాలంటూ ఒక గంట సేపు ధర్నా కార్యక్రమం చేపట్టారు. న్యాయం చేసే అంతవరకు ఇకనుంచి పోయేది లేదని శవాన్నితో కలిపి ధర్నా కార్యక్రమం నిర్వహించారు. అప్పటికి పోలీసులు చేరుకున్నారు. ఈ విషయం జరుగుమల్లి ఎస్ఐ వెంకటేశ్వరరావు, సింగరాయకొండ సిఐకు ఫోన్ ద్వారా సమాచారం అందించారు హుటాహుటిన సింగరాయకొండ సిఐ డి.రంగనాథ్, ఒంగోలు రిమ్స్ కార్యాలయంలో చేరుకుని ధర్నా నిర్వహిస్తున్న వారి వద్దకు వెళ్లి ప్రమాదం జరిగినందుకు మీకు న్యాయం చేసే బాధ్యత మాదంటూ జరుగుమల్లి ఎస్సీ కాలనీ ప్రజల సమక్షంలో సిఐ రంగనాథ్ మీకు న్యాయం చేసే బాధ్యత తన వంతు చెప్పడంతో ధర్నాను విరమించుకున్నారు.

## నేడు దొనకొండలో వందన కార్యక్రమం

దొనకొండ, మేజర్‌న్యూస్: దొనకొండ మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు సోమవారం ఉదయం 10 గంటలకు వాలంటీర్లకు వందన కార్యక్రమం జరుగుతుందని జెసిఎస్ ఇంచార్జ్ గుంటు పొలయ్య తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ దర్శి నియోజకవర్గం వైఎస్ఆర్‌పి ఇన్చార్జి బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి పాల్గొంటారని తెలిపారు. మండలంలోని వాలంటీర్లు అందరూ వైఎస్ఆర్‌పి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని కార్యక్రమానికి విజయవంతం చేయాలని కోరారు.

## అంకాలమ్మ ఆలయంలో దద్దాల పూజలు



కనిగిరి, మేజర్‌న్యూస్: మండలంలోని బల్లిపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని శ్రీఅంకాలమ్మ గుడిలో కనిగిరి వైసీపీ ఇన్చార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. కనిగిరి నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో ఉండాలని అంకాలమ్మ దేవతను ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటీసి సభ్యులు మడతల కస్తూరి రెడ్డి, వాకుమూల రాజశేఖర్ రెడ్డి, వాకుమూల నాగభూషణ్ రెడ్డి, సైకం శివారెడ్డి, ముత్తుముల మాలకొండ రెడ్డి, జిల్లెల్ల రఘురాం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జలీల్‌కు నివాళులు అర్పించిన వెంకటేష్



వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని మార్కెట్ సెంటర్ షేక్ జలీల్ నిన్న రాత్రి దేశాయిపేట వద్ద రోడ్డు ప్రమాదంలో మరణించగా చీరాల వైఎస్సార్‌సిపి ఇంచార్జీ కరణం వెంకటేష్ ఆదివారం వారి ఇంటికి వెళ్లి ఆయన పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు బొడ్డు సుబ్బారావు, అందే కృష్ణ, పులి వెంకటేశ్వర్లు, జిడుగు మస్తాన్, షేక్ ఖాదర్, బండికళ్ళ నరేష్, షేక్ కజ్జి, అందే రాజేష్, షేక్ హాలీ, నాని, తదితర నాయకులు పాల్గొన్నారు.

## జగనన్న కాలనీలో సమస్యలను పరిష్కరిస్తాం



కనిగిరి, మేజర్‌న్యూస్: నవరత్నాల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం మున్సిపాలిటీలో దాదాపు 1300 మందికి ఇళ్ల పట్టాలు ఇచ్చి వాటిని రూపాయి ఖర్చు లేకుండా రిజిస్ట్రేషన్ చేయించి పేదలు ఇల్లు కట్టుకునే విధంగా ప్రభుత్వం నిలిచిందని జగనన్నకు అండగా ఉండాలని మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు. ఆదివారం సమస్య పరిష్కారం కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ జగనన్న కాలనీ, పరిసర ప్రాంతంలో నివసించే యానాదుల కుటుంబీకుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జగనన్న కాలనీకి, మోడల్ స్కూల్ పిల్లలకు రోడ్డు లేక చాలా ఇబ్బంది పడుతున్నారని సమస్యను ఈ మధ్యకాలంలో ఒంగోలుకు వచ్చిన ముఖ్యమంత్రి దృష్టి తీసుక వెళ్ళామని త్వరలో సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని చెప్పారు. కాలనీలోని సమస్యలను దశల వారీగా పరిష్కరిస్తామ న్నారు. జగనన్న కాలనీ పక్కనే తాత్కాలికముగా నివసిస్తున్న యానాదులకు త్వరలో ఇంటి పట్టాలు మంజూరు అయ్యేవిధంగా పనిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మాణిక్యరావు, యానాది సంఘ నాయకులు బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరం




బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: న్యూ కమ్ సన్ రేషియా కంపెనీ- నాసిక్ మరియు శ్రీ స్టాక్ సాయి ట్రేడర్స్ డీలర్స్ సమావేశం సందర్భంగా ఆదివారం చిలు రోడ్డు గౌతమి హోటల్ ప్రాంగణంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో రైతులకు, ఫెర్టిలైజర్ డీలర్స్ కు కంటి శిబిరం నిర్వహించి, మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో హాసిని కంటి హాస్పిటల్ డాక్టర్ షేక్ రహీమ్ భాష, వై. నరసింహారావు జి ఎం (శుభోదయం కెమికల్స్), ఎస్.కె సర్దార్ భాష ఫ్రమ్ సైదా, సలీం భాష, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబును కలిసిన జాబీర్ హుస్సేన్ బేగ్

మార్కాపురం, మేజర్‌న్యూస్: యంహెచ్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఫారూఖ్ షిబ్లి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని కలిసిన ఎంహెచ్‌పిఎస్ మార్కాపురం ప్రెసిడెంట్ మొగల్ జాబీర్ హుస్సేన్ బేగ్ శనివారం విజయవాడలో మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్రస్థాయి కార్యవర్గ సమావేశం జరిగినది. ఆ కార్యవర్గ సమావేశంలో మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి రాబోయే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీకి పూర్తిగా మద్దతుగా ఉండాలని ఫారుక్ షిబ్లి నాయకత్వంలో తీర్మానం చేయడం జరిగినదని మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి మార్కాపురం అధ్యక్షులు మొగల్ జాబిర్ హుస్సేన్ బేగ్ తెలిపారు. ఆ కార్యవర్గ సమావేశంలో పాల్గొన్న ఆయన సమావేశం అనంతరం రాష్ట్ర అధ్యక్షులు ఫారూఖ్ షిబ్లి ఆధ్వర్యంలో ఎంహెచ్‌పిఎస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులతో తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో ఉండవల్లిలోని ఆయన నివాసంలో కలిసి మైనారిటీల హక్కులతో కూడిన మెమొరాండంను అందించడం జరిగినది. నారా చంద్రబాబు నాయుడు కూడా సానుకూలంగా స్పందించి తెలుగుదేశం పార్టీ మైనారిటీలకు అండగా ఉంటుందని చెప్పినట్లు ఆయన తెలిపారు.



## తాడివారిపల్లిలో కందుల రోహిత్ రెడ్డి సుడిగాలి పర్యటన

తర్లుపాడు, మేజర్‌న్యూస్: మార్కాపురం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్, మాజీ శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి ఆదేశాల మేరకు కందుల రోహిత్ రెడ్డి ఆధ్వర్యంలో తర్లుపాడు మండలంలోని తాడివారిపల్లి గ్రామంలో బాబు షూరిటీ, 'భవిష్యత్తుకు గ్యారంటీ' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాల్గొన్న టిడిపి యువ నాయకులకు గ్రామంలోని మహిళలు, పూలదండలు, శాలువాలతో, మంగళ హారతులు పలికి 'బాబు ష్యూరిటీ భవిషత్ గ్యారంటీ' కార్యక్రమం ఇంటింటికి తిరుగుతూ తెలుగుదేశం పార్టీ సూపర్ 6, పథకాల గురించి ప్రజలకు వివరించారు. తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం తేవాలని గ్రామ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు కందుల రోహిత్ రెడ్డితో పాటు ఆయా గ్రామల తెలుగు యువత నాయకులు పాల్గొన్నారు.



## కేంద్ర ప్రభుత్వం అందించే నిధులను దారి మళ్ళింపు

మార్కాపురం, మేజర్‌న్యూస్: ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం అందించిన నిధులను వైకాపా ప్రభుత్వం సంక్షేమ పథకాల పేర్లతో దారి మళ్ళిస్తుందని బిజెపి జిల్లా అధ్యక్షులు పివి శివారెడ్డి ధ్వజమెత్తారు. పట్టణంలోని స్థానిక దోర్నాల బస్టాండ్ నందు బీజేపీ నియోజకవర్గ ఇన్చార్జి పివి కృష్ణారావు ఆధ్వర్యంలో ప్రజా పోరుయాత్ర నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి జిల్లా అధ్యక్షులు పివి శివారెడ్డి, జిల్లా ఇన్చార్జి రవిశంకర్, ప్రజా పోరుయాత్ర జిల్లా కన్వీనర్ శివాజీ యాదవ్, ఓబీసీ రాష్ట్ర నాయకులు రాజా శ్రీకాంత్లు హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం విడుదల చేస్తున్న నిధులను తప్పుదోవ పట్టిస్తూ రాష్ట్రాన్ని అధోగతి పాలు చేస్తున్నారని అన్నారు. దేశాభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్న భాజపా ప్రభుత్వం అందించే నిధులను పథకాల పేర్లతో వృధా చేయడం సమంజసం కాదని ఎద్దేవ చేశారు. సొమ్ము ఒకరిది సోకు ఒకరిది అనే తీరుగా జగన్ ప్రభుత్వం వ్యవహరిస్తుందని అన్నారు. కేంద్రం నుంచి నిధులు తీసుకుంటూ ప్రధానమంత్రి చిత్రాన్ని ఎక్కడా చూపించకపోవడం శోచనీయమని అన్నారు. కేంద్రం నుండి వేలకు వేల కోట్ల రూపాయలను అందుకోవడమే కానీ ఆంధ్ర రాష్ట్రం అభివృద్ధికి నోచుకోలేదని నాయకులు దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు ఆంజనేయులు జువ్విగుంట కోటేశ్వరి, మధ్యల లక్ష్మీదేవి, దేవిశెట్టి చంద్రశేఖర్, చింతకుంట్ల దుర్గారావు, కడియం రామయ్య, రాజశేఖర్, పొట్టి సుబ్బారావు, బొచ్చు మల్లారెడ్డి, వాసవి ప్రియ తదితరులు పాల్గొన్నారు.



## సంతమాగులూరులో టిడిపిలోకి భారీ చేరికలు

సంతమాగులూరు, మేజర్ న్యూస్ : స్థానిక పుట్ట వారి పాలెం అడ్డ రోడ్డు నందు స్థానిక శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ అతిథి గృహంలో ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ సమక్షంలో సుమారు 100 కుటుంబాలు వైసీపీని వీడి టీడీపీ తీర్థం పుచ్చుకున్నాయి సంతమాగులూరు వడ్డెర



సామాజిక వర్గానికి చెందిన బండారు సాంబశివరావు బండారు వెంకటేశ్వర్లు బత్తుల బాలరాజు బత్తుల గోపి బత్తుల రమేష్ మొత్తం 20 కుటుంబాలు మాజీ ఎంపీపీ అట్లా చిన్న వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో వైసీపీని వీడి టిడిపిలో చేరాయి సంతమాగులూరు ఎస్సీ కాలనీకి చెందిన అల్లడి రవి అల్లది చిన్న అల్లడి పెద్దబ్బాయి అల్లడి పరిశుద్ధ రావు 20 కుటుంబాలు టిడిపిలో చేరాయి పుట్ట వారి పాలెం సర్పంచ్ సన్న బోయిన గురు యాదవ్ అట్లా చిన్న వెంకటరెడ్డి ఆధ్వర్యంలో 50 కుటుంబాలు వైసీపీని వీడి టిడిపిలో చేరాయి ఈ కార్యక్రమంలో బాపట్ల పార్లమెంటు టిడిపి అధికార ప్రతినిధి తేలప్రోలు రమేష్ బాబు చేవూరు వాసు రెడ్డి అట్లా పెద్ద వెంకటరెడ్డి కంచేటి మురళి తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక చైతన్యంలో జర్నలిస్టుల పాత్ర కీలకం

- ప్రముఖ కార్టూనిస్ట్ నారు



కనిగిరి, మేజర్‌న్యూస్: సామాజిక చైతన్యంలో జర్నలిస్టుల పాత్ర కీలకమని సీనియర్ జర్నలిస్ట్, ప్రముఖ కార్టూనిస్ట్ నారు తెలియజేశారు. ఆయన కుటుంబ సభ్యులతో కలిసి తిరుపతికి వెళ్లే క్రమంలో కనిగిరికి రాగ కొంతమంది జర్నలిస్టులు ఉద్యోగులు మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్న పరిస్థితులను వాస్తవికత ఉట్టిపడేలా సమాచారాన్ని ప్రజల చెంతకు చేరేలా జర్నలిస్టులు కృషి చేయాలని సూచించారు. ప్రతి ఒక్కరిలో సామాజిక స్పృహ పెంపొందించేలా జర్నలిస్టులు చైతన్య పరచాలని పేర్కొన్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి విద్యాభివృద్ధి తోనే సాధ్యమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు గోపిశెట్టి బాల చెన్నారావు, చింతలపూడి వాసుదేవరావు, ఉపాధ్యాయులు పాకల శ్రీనివాసరావు, నాయి బ్రాహ్మణ సేవా సంఘం నాయకులు ఈదర రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా కంటక పాలనకు త్వరలోనే చరమగీతం

- ప్రజా కంటక పాలనకు త్వరలోనే చరమగీతం
- రాష్ట్రాన్ని నిలువు దోపిడీ చేసిన వైసిపి
- జలగన్న పాలనలో అభివృద్ధి 30 సంవత్సరాలు వెనక్కి
- నిప్పులుచెరిగిన ఎమ్మెల్యే గొట్టిపాటి



సంతమాగులూరు, మేజర్ న్యూస్ : రాష్ట్రానికి శనిలా దాపురించిన జలగన్న పాలనలో అభివృద్ధి 30 సంవత్సరాలు వెనక్కి పోయిందని దోపిడీఏ ఎజెండాగా పెట్టుకున్న వైసీపీ పాలనకు చరమ గీతం పాడేందుకు స్థానిక శాసన సభ్యులు గొట్టిపాటి రవికుమార్ విమర్శించారు స్థానిక పుట్ట వారి పాలెం అడ్డ రోడ్డు నందు ఎమ్మెల్యే అతిథి గృహంలో జరిగిన ఆదివారం జరిగిన ప్రత్యేక సమావేశంలో వెల్లలచెరువు కొమ్మాలపాడు సజాపురం కొప్పరం ఏల్చూరు పొట్ట వారి పాలెం సంతమాగులూరు గ్రామాల నాయకులతో ఆయన మాట్లాడారు టిడిపి జనసేన పొత్తు రాష్ట్రానికి చారిత్రక అవసరమని రానున్న రోజుల్లో సార్వత్రిక ఎన్నికలలో సమాజంలోని అన్ని వర్గాల ప్రజల సహకారంతో జనసేన టిడిపి ప్రభుత్వం అధికారం చేపట్టనుందని ఆయన తెలిపారు రాష్ట్రాన్ని అభివృద్ధిలో 30 సంవత్సరాలు వెనక్కి నెట్టిన ఘనత ముఖ్యమంత్రి జగన్ రెడ్డికి చెందుతుందని ఆయన విమర్శించా రూ. గడచిన నాలుగు సంవత్సరాల 10 నెలల కాలంలో విద్యుత్ ఛార్జీలు 9సార్లు పెంచిన ఘనత జగన్ రెడ్డి ది కాదా అని ప్రశ్నించారు రాష్ట్రంలో ఒక కోటి 3 లక్షల 33,000 మంది ప్రజాభిప్రాయ సేకరణలో భాగంగా టిడిపి జనసేన అభ్యర్థుల ఎంపిక పారదర్శకంగా జరిగిందని ఆయన తెలిపారు దేశ రాజకీయ చరిత్రలో ఏ రాజకీయ పార్టీ ఇవ్వని సీట్లు టిడిపి జనసేన పార్టీలు బహుజనులకు సీట్లు కేటాయించాయని ఆయన గుర్తు చేశారు రెండు పార్టీలకు బీసీల వెన్నెముకగా ఉన్నారని ఆయన అన్నారు టిడిపి జనసేన ప్రకటించిన సీట్లలో 63 మంది పట్టబద్రులు అభ్యర్థులుగా నిలబెట్టడం జరిగిందని ఆయన అన్నారు టిడిపి విడుదల చేసిన అభ్యర్థులను చూసి తాడేపల్లి ప్యాలెస్ లో వణుకు మొదలైందని ఆయన విమర్శించారు టిడిపి ప్రకటించిన 94 మంది అభ్యర్థులలో 20 సీట్లు ఎస్సీలకు కేటాయించడం చంద్రబాబు పారదర్శకతకు నిదర్శనమని అన్నారు జగన్ రెడ్డి ఎస్సీలను ఓటు బ్యాంకుగా చూశారని టిడిపి పార్టీ ఎస్సీలకు అగ్ర తాంబూలం ఇచ్చిందని ఆయన గుర్తు చేశారు జగన్ రెడ్డి మెప్పుకోసం ప్రాపకం కోసం టిడిపి జనసేన పై నోరు పారేసుకుంటున్న వైసీపీ నేతలు ప్రజాక్షేత్రంలో సమాధానం చెప్పాల్సి ఉంటుందని ఆయన విమర్శించారు ఈ కార్యక్రమంలో ఆయన వెంట బాపట్ల పార్లమెంట్ టిడిపి అధికార ప్రతినిధి తేలప్రోలు రమేష్ బాబు మాజీ ఎంపీపీ అట్లా చిన్న వెంకటరెడ్డి చేవూరి వాసు రెడ్డి అట్లా పెద్ద వెంకటరెడ్డి కంచేటి మురళి ఆలూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.





## తెదేపాలోకి భారీ చేరికలు

- ఎమ్మెల్యే గొట్టిపాటికి పెరుగుతున్న ప్రజాదరణ

అద్దంకి, మేజర్ న్యూస్: అద్దంకి నియోజకవర్గంలోని పలు గ్రామాల నుంచి తెలుగుదేశం పార్టీలోకి భారీగా చేరికలు ప్రారంభమయ్యాయి. ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ ను చిలకలూరిపేట లోని ఆయన నివాసంలో కలిసి తమ సంఘీభావాలు తెలుపుతున్నారు. అద్దంకి పట్టణంలోని 13వ వార్డుకు చెందిన దొండపాటి వెంకటరావు, రాజా, మురికిపూడి జాన్సన్, కుంచాల అంకమ్మరావు, ఆలకుంట రామారావు, బోడే వెంకటేశ్వర్లు, తదితరులు ఆదివారం సాయంత్రం ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసి సంఘీభావం తెలిపారు. మండలంలోని తిమ్మాయపాలెం గ్రామానికి చెందిన భీమిశెట్టి శ్రీనివాసరావు, మహేష్, సుబ్బారావు, ఇండ్ల ఏడుకొండలు, పరిటాల రాఘవ, మద్దు సుబ్బారావు, పసుపులేటి శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు, మురళి, రామాంజనేయులు, చెక్క నాగయ్య, సతీష్, రవి, రాజు, యేసు, శివమణి, తదితరులు ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ ను చిలకలూరిపేట లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో వైసీపీ గెలిచే పరిస్థితి లేదనీ ప్రజల కష్టాలకు ప్రధాన కారకుడైన జగన్ ను ఇంటికి పంపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ప్రజలపై పన్నుల భారం మోపటమే కాకుండా, 45 రకాల పన్నులు వేసిన చెత్త సైకో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అని ఆగ్రహం వ్యక్తం చేశారు. టిడిపి జనసేన పార్టీలు అధికారంలోకి రావడం ఖాయమని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. అదేవిధంగా కొరిశపాడు గ్రామానికి చెందిన తేళ్ల శ్రీనివాసరావు, యోహాను, నాగేశ్వరరావు, చెంచయ్య, సుబ్బారావు, నాగయ్య, నెల్సన్, వెంకటేశ్వర్లు, ప్రసాద్, వీరయ్య, తదితరులు ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ ని మర్యాదపూర్వకంగా కలిసి సంఘీభావం ప్రకటించారు.

## చీమకుర్తిలో భాష్యం విద్యా సంస్థల జోనల్ లెవల్ క్రీడ పోటీలు





చీమకుర్తి, మేజర్‌న్యూస్: చీమకుర్తి పట్టణంలోని భాష్యం స్కూల్‌లో భాష్యం విద్యా సంస్థల జోనల్ స్థాయి క్రీడా పోటీలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ పోటీలల్లో మార్కాపురం బ్రాంచి, దర్శి బ్రాంచి, అద్దంకి బ్రాంచి, ఒంగోలు బ్రాంచి, చీమకుర్తి బ్రాంచిల విద్యార్థిని, విద్యార్థులు పోటీలల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిదిలుగా మాజీ జడ్‌పిటిసి గోగినేని వెంకటేశ్వర్లు హాజరై క్రీడా జ్యోతిని వెలిగించారు. క్రీడా పోటీలల్లో గెలుపొందిన విజేతలకు బహు మతులు ముఖ్య అతిధిల చేతుల మీదగా ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో అమ్మ క్యాటరింగ్ అధినేత వెల్లంపల్లి రంగారావు మరియు ప్రిన్సిపాల్ బి.శ్రీనివాసరావు, హెచ్.ఎం.మాధవి వివిధ బ్రాంచిల ఉపాధ్యా యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## 28న సామాజిక తనిఖీ ప్రజావేదిక

చీమకుర్తి, మేజర్‌న్యూస్: చీమకుర్తి మండల పరిషత్ కార్యాలయంలో ఈ నెల 28వ తేది ఉదయం 10 గంటలకు సామాజిక తనిఖీ ప్రజా వేదిక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ రాఘవేంద్ర ఒక ప్రకటనలో తెలిపారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామి పథకంకు సంబందించి 1-4-2022 నుండి 31-3-2023వ ఆర్థిక సంవత్సరంలో చేపట్టిన పనులకు 15వ సామాజిక తనిఖీ నిర్వహణకు సంబంధించి 28వ తేది ప్రజావేదిక కార్యక్రమం నిర్వహిస్తున్నామని, కావున కార్యక్రమానికి మండలంలోని ప్రజాప్రతినిధులు, సర్పంచ్‌లు, మండల స్థాయి అదికారులు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామి మేట్లు, ఉపాధి హామి సిబ్బంది హాజరు కావాలని ఎంపిడిఓ రాఘవేంద్ర తెలిపారు.

## జాగ్రత్తగా ఉంటే సముద్ర స్నానం ఆహ్లాదకరం

చీరాల రూరల్, మేజర్ న్యూస్: సముద్ర స్నానానికి వచ్చే యాత్రికులు తగిన జాగ్రత్తలు పాటిస్తే ప్రమాదాలు జరగకుండా ఆహ్లాదకరంగా ఉండవచ్చునని ఈపూరుపాలెం ఎస్సై ఎంవి శివకుమార్ సూచించారు. స్థానిక వాడరేవు, రామాపురం సముద్ర తీరాల వద్దకు వచ్చిన యాత్రికులకు ఆదివారం అవగాహన కార్యక్రమాన్ని ఎస్సై శివకుమార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై శివకుమార్ మాట్లాడుతూ రెండు అలలు దాలి సముద్ర లోపలిక యాత్రికులు వెళ్లకూడదని, చిన్నపిల్లలు, వృద్ధులు ఒంటరిగా వదల వద్దని సూచించారు. అప్రమత్తంగా ఉంటూ ఏదైనా సమస్య ఎదురైతే వెంటనే పోలీసు లకు సమాచారం అందజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఈపూరుపాలెం పోలీస్ సిబ్బంది, మొరైన్ పోలీసులు తదితరులు పాల్గొన్నారు.



## నాసిక శివాజిచే ప్రజాపోరు పత్రాలు

చీరాల, మేజర్ న్యూస్: రూరల్ విశ్వకర్మ ఇంచార్జి నాసిక శివాజి ఆధ్వర్యంలో ప్రజా పోరు కరపత్రాల ప్రదర్శనను విజయవంతంగా నిర్వహించారు. మండలంలోని చీరాలనగర్ పరిసర ప్రాంతాలలో నాసిక శివాజి ఆదివారం ప్రజా పోరు కరపత్రాల ప్రదర్శనను నిర్వహించారు. ఈ సందర్భంగా నాసిక శివాజి మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి ఆదేశాల మేరకు ప్రజా పోరు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించామని అన్నారు. ఈ కార్యక్రమంలో బక్క శ్రీనివాసరెడ్డి, గ్రామ మహిళలు బక్క అనిత, ఆశాది సంధ్యారాణి, మంచాల వెంకటలక్ష్మి, పుట్ట శిరీష, బక్క నాగమణి, పిట్టు శాంతి తదితరులు పాల్గొన్నారు.



## ఉచిత షుగర్ వైద్య శిబిరానికి విశేష స్పందన

చీరాల, మేజర్ న్యూస్: శ్రీశ్రీశ్రీ రామానంద ట్రస్టు ఆధ్వర్యంలో ఉచిత షుగర్ వైద్య శిబిరం నిర్వహించగా విశేష స్పందన వచ్చినట్లు ట్రస్టు మేనేజర్ నారాయణ సురేష్ తెలిపారు. మండలంలోని వాడరేవు రామానంద ట్రస్టు ఆశ్రమ ఆవరణలో ఆదివారం ఉచిత షుగర్ వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా 942 మందికి వైద్య పరీక్షలు చేసి ఉచితంగా నెలకు సరిపడ మందులను అందజేసి రోగులకు వైద్యులు పలు సూచనలు, సలహాలు అందజేశారని ఆశ్రమ మేనేజర్ ఎన్ సురేష్ తెలిపారు. శిబిరానికి హాజరైన వారందరికీ అల్పాహారం, తాగునీరు వసతిని నిర్వాహకులు కల్పించారు. వైద్యులు ఎం రాజరాజేశ్వరి, కమల రాజేశ్వరి, లలిత్ ప్రకాష్, పేట శ్రీకాంత్, సుధాకర్ యాదవ్, సూర్యప్రకాష్ తదితరులు పాల్గొని ఉచితం గా బాధితులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కె కృష్ణారావు, కామేశ్వర రావు, ఎంజి శంకర్‌రావు, కుమార్, ఎ సురేష్, మిత్ర ల్యాబ్ వలి, దుర్గగుడి శీను, గోపాల్, సాయి, ఫణికిషోర్, వాడరేవు స్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు, చీరాల మహిళా కళాశాల విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు.



## అనాధ వృద్ధాశ్రమానికి బియ్యం బస్తా అందజేత

చీరాల, మేజర్ న్యూస్: వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మద్దు శ్రీనివాసరావు అనాధ వృద్ధాశ్రమానికి బియ్యం బస్తాను అందజేశారు. స్థానిక ఎన్ఆర్ అండ్ పిఎం హైస్కూల్ క్రీఢా ప్రాంగణంలో ఆదివారం మద్దు శ్రీనివాసరావు అనాధ వృద్ధాశ్రమ నిర్వాహకులకు య్యం బస్తాను అందజేశారు. ఈ సందర్భంగా వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పోలుదాసు రామకృష్ణ మాట్లాడుతూ మా అసోసియేషన్ సభ్యుడైన మద్దు శ్రీనివాసరావు మనుమడు పూజన్ పుట్టిన రోజు సందర్భంగా సభ్యులందరికీ మిఠాయిలు, కోటయ్య అనాధ వృద్ధాశ్రమానికి బియ్యం బస్తాను అందజేయడం అభినందనీయమని కొని యాడారు. ఈ కార్యక్రమంలో చారుగుళ్ళ ప్రసాద్, గొడవర్తి సుధాకర్‌రావు, అమరా వీరాంజనేయులు, దోగుపర్తి వెంకట సురేష్, బధిరీనాథ్, గోలి మల్లిఖార్జునరావు, వాసు, లాల్ వెంకటస్వామి, నారాయణమూర్తి, తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.



## సంక్షేమ పథకాలను వివరించి ప్రజా మద్దతు పొందాలి

- బూత్ కమిటీ సభ్యుల సమావేశంలో ఇంచార్జ్ హనిమిరెడ్డి

అద్దంకి, మేజర్‌న్యూస్: కుల మతాలకు అతీతంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అందించిన సంక్షేమ పథకాలను ఇంటింటికి వివరించి ప్రజా మద్దతు పొందాలని వైకాపా అద్దంకి నియోజకవర్గ ఇన్చార్జ్ పానెం హనిమి రెడ్డి అన్నారు. సింగరకొండ రహదారిలోని వైఎస్ఆర్‌సిపి పార్టీ కార్యాలయం వద్ద బూత్ కమిటీ సభ్యుల సమావేశం ఆదివారం జరిగింది. ఈ సమావేశానికి ఇన్చార్జి హనిమి రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి బూత్ పరిధిలో పార్టీ నియమించిన కన్వీనర్ మరియు కో కన్వీనర్లు ప్రతి ఇంటికి వెళ్లాలని కులమతాలకు అతీతంగా అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించాలని ఆయన అన్నారు. అందరూ కలిసికట్టుగా పార్టీ గెలుపుకు కృషి చేయాలన్నారు. అదేవిధంగా మార్చి మూడవ తేదీన నియోజకవర్గంలోని కొరిసపాడు సమీపంలో గల గుడిపాడు వద్ద జరగనున్న సిద్ధం సభకు ఊరు ఓడ తరలివచ్చి జగనన్నకు మద్దతు తెలపాలని ఆయన కోరారు. మూడవ తేదీన జరిగే సిద్ధం సభ రాష్ట్ర చరిత్రలో ఒక మైలురాయిగా నిలవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ విభాగాలు నేతలు, గృహ సారథులు, తదితరులు పాల్గొన్నారు.



## ఉయ్యాలవాడలో ప్రారంభమైన బిజెపి ప్రజా పోరు

గిద్దలూరు, మేజర్‌న్యూస్: రాష్ట్ర బీజేపీ, జిల్లా అధ్యక్షుడు పివి శివా రెడ్డి ఆదేశాల మేరకు ఉయ్యాల వాడ గ్రామంలో రూరల్ మండలం అధ్యక్షులు కె.తిరుపాల్ రెడ్డి ఆధ్వర్యంలో కేంద్రం ప్రారంభించిన అందిస్తున్న పథకాలు



ఆయుష్మాన్ భరత్, ఉజ్వల యోజన, ఉచిత బియ్యం, జల జీవన్ క్రింద ఇంటి ఇంటింటికి కొళాయి, ఆవాస యోజన పథకం ద్వారా పేదల ఆర్థిక స్థితి గతులను మెరుగు పడుతుందన్నారు. రాబోయే ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీనీ రాష్ట్రంలో కేంద్రంలో బీజేపీకి ఓటు వేసి ఘనంగా గెలుపు అందించాలని ప్రజలను ప్రజా పోరులో కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజనేయులు రాష్ట్ర 56 బీసీ సంఘాల కన్వీనర్ కే.సుబ్బారాయుడు, జిల్లా అధికార ప్రతినిధి డాక్టర్ జెవి నారాయణ, అసెంబ్లీ కన్వీనర్ శ్రీ బ్రహ్మేశ్వర ప్రసాద్, కో కన్వీనర్ గుమ్మా రాముడు,గిద్దలూరు పట్టణ అధ్యక్షుడు అపి సెట్టి ఉదయ్ శంకర్, రా చర్ల మండలం అధ్యక్షులు ఎం.రాజ గోపాల్ రెడ్డి,జిల్లా కార్య వర్గ సభ్యులు ముప్పూరి శ్రీనివాసులు, సీనియర్ నాయకులు జీవి రమణ రావు, జిల్లా ప్రచార కమిటీ కన్వీనర్ ఆర్.కాసులు, జిల్లా ఓబిసి ఉపాధ్యక్షులు కే.ప్రవీణ్, గిద్దలూరు పట్టణ బీజేవైఎం అధ్యక్షులు అలపాటి సాయి చరణ్, గిద్దలూరు పట్టణ బీజేవైఎం ఉపాధ్యక్షులు సంతోష్, జిల్లా మేధో కమిటీ మెంబర్ రెడ్డి మల్లారెడ్డి, జిల్లా ఓబిసి కార్యదర్శి చక్రం తదితరులు పాల్గొన్నారు.

## ఇన్విటేషన్ టెన్నిస్ టోర్నమెంట్లో సెమీఫైనల్స్‌కు డాక్టర్ జీకే మోహన్ రెడ్డి జట్టు

గిద్దలూరు, మేజర్‌న్యూస్: ఇన్విటేషన్ టెన్నిస్ టోర్నమెంట్లో సెమీ ఫైనల్‌కు ప్రవేశించిన డాక్టర్ జీకే మోహన్ రెడ్డి జట్టు చిలకలూరిపేటలో జరుగుతున్న ఇన్విటేషన్ టెన్నిస్ టోర్నమెంట్లో 55 సంవత్సరముల విభాగంలో గిద్దలూరుకు చెందిన డాక్టర్ జీకే మోహన్ రెడ్డి, డాక్టర్ ఏ.శంకర్ రెడ్డి ఒంగోలుకు చెందిన డాక్టర్ ప్రసన్న, నాగేశ్వరరావు జట్టుపై 6-4 తేడాతో విజయం సాధించి సెమీ ఫైనల్స్‌కు చేరుకున్నారు. ఈ టోర్నమెంట్‌లో ఒంగోలు, బాపట్ల, గుంటూరు, పల్నాడు జిల్లాల నుంచి మొత్త 50 జట్లు పాల్గొన్నాయి. ఈ సందర్భంగా గిద్దలూరు లాన్ టెన్నిస్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ సిహెచ్ రంగారెడ్డి, ప్రకాశం జిల్లా లాన్ టెన్నిస్ సంఘం సభ్యులు అభినందనలు తెలియజేశారు.



## 50 లక్షలతో విద్యుత్ లైన్ల ఆధునీకరణ పనులు

అద్దంకి, మేజర్‌న్యూస్: సింగరకొండ వద్ద అభయాంజనేయ స్వామి విగ్రహం వద్ద ఉన్న ఆర్చి గేటు నుండి ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానం వరకు రోడ్డుకు ఇరువైపులా 50 లక్షలతో విద్యుత్ లైన్ల ఆధునీకరణ పనులను విద్యుత్ శాఖ ఈఈ నల్లూరి మస్తాన్ రావు ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సింగరకొండ తిరుణాల సందర్భంగా విద్యుత్ శాఖ తరపున చేపట్టే పనులకు వినూత్నంగా 50 లక్షల బడ్జెట్ ను కేటాయించి ఆధునీకరణ పనులు చేపట్టినట్లు తెలిపారు. ప్రసన్నాంజనేయ స్వామి ఆలయం వద్ద గతంలో ఉన్న 160 కె.వ ట్రాన్స్ఫార్మర్ కు అదనంగా 100 కెవి ట్రాన్స్ఫార్మర్ ను ఏర్పాటు చేస్తున్నామన్నారు. అదేవిధంగా కొండపైనున్న లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం వద్ద ప్రస్తుతం ఉన్న 63 కెవి ట్రాన్స్ఫార్మర్ కు అదనంగా 100 కె.వి ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేస్తున్నట్లు ఈ ఈ నల్లూరి మస్తాన్ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ డి ఈ సత్యనారాయణ, ఏ ఈ లు, సిబ్బంది మరియు సింగరకొండ పాలెం సర్పంచ్ ఎర్రిబోయిన తిరుపతయ్య ఉన్నారు.



## చీమకుర్తిలో అభయాంజనేయస్వామి దేవస్థానికి...

–ఊరేగింపు ఉత్సవాల కోసం ఒంటె వాహనం

బహుక రించిన'మద్దాళి'దంపతులు

చీమకుర్తి, మేజర్‌న్యూస్: చీమకుర్తి పట్టణంలోని శ్రీ అభయాంజనేయ స్వామి దేవస్థానానికి స్వామి వారి ఊరేగింపు ఉత్సవాలకోసం శ్రీ అభయాంజనేయ స్వామికి దాతలు, దేస్థాన ప్రధాన అర్చకులు మద్దాళి వెంకటేశ్వర్లు,రాజమ్మ మరియు మద్దాళి పవన్‌కుమార్ జ్ఞాపకార్థం ఒంటె వాహనాన్ని డా.మద్దాళి



మాధవరావు ధర్మపత్ని అంజనీదేవి చేతుల మీదగా దేవస్థాన కమిటీకి అందజేయటం జరిగింది. తొలుత ఒంటె వాహనానికి అభిషేకం, అష్టోతర శతనామ, ప్రత్యేక పూజా కార్యక్రమాలను ఇ.శేష శ్రీదర్ శర్మ ఆధ్వర్యంలో భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. పౌర్ణమి రోజు స్వామివారికి ఒంటె వాహనాన్ని బహుకరించటం విశేషం, దాతలు. డా. మద్దాళి మాధవరావు అంజనీదేవి దంపతులను ఆలయ కమిటీ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గుద్దంటి అలివేలు మంగమ్మ, పవన్‌కుమార్, పరాల కోటయ్య, పి.వెంకటేశ్వర్లు, సాంబయ్య, శ్రీను, పి.ఆంజనేయులు, జి.వరలక్ష్మమ్మ, భువనగిరి వెంకాయమ్మ, గోనుగుంట సుబ్బారావు, పుత్తూరి రామారావు తదితరులు పాల్గొన్నారు.

## నరసింహ అవతారంలో వేణుగోపాలుడు భక్తులకు దర్శనం

తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన తర్లుపాడులోని శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీవేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం నరసింహావతారంలో భక్తులకు దర్శన మిచ్చారు. ఈవో ఈదుల చెన్నకేశవ రెడ్డి, ఆలయ అనువంశిక ధర్మకర్త జవ్వాజి విజయ భాస్కర రావు సింహవాహనం ఉభయ దాతలు వాడేల దత్తాత్రేయ శ్రీనివాసులు వీరి సతీమణి లక్ష్మి, వాడేల వెంకటరమణయ్య వీరి సతీమణి హిరణ్మయి, వాడేల ప్రకాశరావు వీరి సతీమణి శాంత లక్ష్మి, వాడేల సుబ్బారావు వీరి సతీమణి మాధవి, వాడేల సుధాకర్ వీరి సతీమణి స్వప్న వారిచే ఘనంగా నిర్వహించారు, ప్రత్యేక పూజలు ఆలయ అర్చకులు కారంపొడి రమణాచార్యులు, భార్గవాచార్యులు, స్వామి వారి ప్రత్యేక అలంకరణ కూనపులి రమణయ్య నిర్వహించారు. అనంతరం భక్తులకు తర్లుపాడు పురవీధుల్లో విహరిస్తూ భక్తులకు దర్శనమిచ్చారు. ఉభయదాతలచే సాంస్కృతిక కార్యక్రమం నిర్వహించారు.

# రాష్ట్రాన్ని నాశనం చేసిన జగన్




- అవినీతి తప్ప... అభివృద్ధి లేదు
- ప్రభుత్వాని బంగాళాఖాతంలో కల్పిందేకు ప్రజలు సిద్ధం
- టిడిపి ప్రభలపై మాట్లాడిన జి.వి, గరికపాటి

దర్శి, మేజర్‌న్యూస్: వైకాపా పాలనలో రాష్ట్ర ప్రజలు విసుగు చెందారని, ఎప్పుడు ఎన్నికల వస్తే వైసిపిని బంగాళాఖాతంలో కల్పి అందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు, వినుకొండ మాజీ ఎమెల్యే జి.వి.ఆంజనేయులు అన్నారు. నూజెండ్ల మండలం లోని రవ్వ వరం గ్రామంలో కొండా గురునాధం స్వామి తిరునాళ్ల మహోత్సవం జరిగింది. ఈ తిరునాళ్ల సందర్భంగా టిడిపి, జనసేన ఆధ్వర్యంలో దర్శి మండలంలోని శేషంవారిపాలెం, ముండ్లమూరు మండలంలోని వేముల టిడిపి నాయకులు, కార్యకర్తలు విద్యుత్ ప్రభను ఏర్పాటు చేశారు. ఈ రెండు ప్రభలపై జివి ఆంజనేయులు, దర్శి జనసేన నాయకులు గరికపాటి వెంకట్ పాల్గొని ప్రశాంగించారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి చేసిన అభివృద్ధి ఏమి లేదని అన్నారు. అబద్దపు మాటలు, అసత్య ప్రచారాలు చేసి రాష్ట్ర ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలను నెరవేర్చలేదు అన్నారు. మద్యపాన నిషేధం చేస్తానని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత నిషేధం చేయక పోగ రాష్ట్రాన్ని మద్యంధ్రాప్రదేశ్‌గా మార్చి కల్తీ మద్యంతో ప్రజలు ప్రాణాలు తో చెలగాటం ఆడుతున్నారని అన్నారు. దర్శి జనసేన నాయకులు గరికపాటి వెంకట్ మాట్లాడుతూ జనసేన, టిడిపి కలయుక రాష్ట్ర అభివృద్ధికి మలుపు అన్నారు. టిడిపి, జనసేన కలయుకతో తాడేపల్లి ప్యాలెస్‌కు ఓటమి భయం పట్టుకుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ సభను విజయవంతం చేయాలి

కనిగిరి, మేజర్‌న్యూస్: ఎమ్మార్పీఎస్ ఉమ్మడి ప్రకాశం జిల్లా కార్యకర్తల సమావేశం మార్చి 2తేదిన అద్దంకి పట్టణంలో జరుగుతుందని ఎమ్మార్పీఎస్ నాయకులు తెలిపారు. ఆదివారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కాలేజీ వద్ద ఎమ్మార్పీఎస్ సమావేశం కరపత్రాలను ఎమ్‌ఈఎఫ్ జిల్లా అధ్యక్షులు కత్తి ఐజక్, జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ మర్రి మోషే, జిల్లా నాయకులు



జాలారావు, పానుగంటి శ్యాం ప్రసాద్, కనిగిరి నియోజకవర్గం కన్వీనర్‌లు గూడూరు రాజేంద్ర, ముప్పావరపు ప్రేమ్ కుమార్,లక్కిపోగు అంథోని, గుర్నిపూడి సంజీవ్ కుమార్‌లు ఆవిష్కరించారు. అద్దంకి సభలో ఎస్సీ వర్గీకరణ విషయంలో ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలు, సుప్రీం కోర్ట్‌లో జరిగిన వాదనలు గురించి తెలియచేస్తారని తెలిపారు. మండలం, నియోజకవర్గం, జిల్లా కమిటీల నిర్మాణం విషయంలో దిశ నిర్దేశం చేస్తారని చెప్పారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు నియోజకవర్గంలోని మాదిగ ప్రజలు, విద్యార్థులు, ఉద్యోగులు విరివిగా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

## కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం: కొండా రెడ్డి

దర్శి, మేజర్‌న్యూస్: రాష్ట్రాలలో అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్‌తో సాధ్యం అని నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పుట్లూరి కొండారెడ్డి అన్నారు. శామంతా పూడి గ్రామంలో ఆదివారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇస్తామని, రెండు లక్షలు వరకు ఋణ మాఫీ చేసి రైతులను ఆదుకుంటాని రాహుల్ గాంధీ వాగ్దానం చేశారని అన్నారు. అనంతరం ప్రజలతో ముచ్చటించారు.

# జగన్‌తోనే అభివృద్ధి సాధ్యం

- సంక్షేమ సారధి జగనన్న
- యువతకు పెద్ద పీట
- దేవవరం ప్రభపై మాట్లాడిన బూచేపల్లి



దర్శి, మేజర్‌న్యూస్: రాష్ట్ర అభివృద్ధి జగన్‌తోనే సాధ్యం అని, అభివృద్ధి పదంలో నడిపిస్తున్న నాయకుడు జగనన్న అని జిల్లా పరిషత్ ఛైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ అన్నారు. పల్నాడు జిల్లా నూజెండ్ల మండలం లోని రవ్వవరం గ్రామంలో శ్రీ కొండ గురునాధం స్వామి తిరునాళ్ల మహోత్సవం జరిగింది. మండలంలోని దేవ వరం గ్రామ వైకాపా ఆధ్వర్యంలో విద్యుత్ ప్రభను ఏర్పాటు చేశారు. జడ్‌పి ఛైర్‌పర్సన్ వెంకాయమ్మ ఆమె తనయుడు నియోజకవర్గం ఇంచార్జ్ శివ ప్రసాద్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా శివ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ పేద ప్రజలు అభివృద్ధికి పలు సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశ పెట్టిన సంక్షేమ సారధి జగనన్న అన్నారు. రాష్ట్ర అభివృద్ధి జగనన్నతోనే సాధ్యం అన్నారు. యువత ఉద్యగా ఉపాధి అవకాశాలు రావాలంటే జగనన్న సియం కావాలని కోరారు. మహిళా అభివృద్ధి వైకాపాతోనే సాధ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాదిగ సామాజిక సంక్షేమమే మా ధ్యేయం

- జడ ఇమ్మానుయేల్ రాజు



మద్దిపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని వెల్లంపల్లి గ్రామంలో సంతనూతలపాడు నియోజక వర్గ - నాలుగు మండలాల నుంచి మాదిగ సంక్షేమ సంఘ మండల కార్యకర్తలు, నాయకులు మాదిగ సంక్షేమ సంఘ రాష్ట్ర ఇంచార్జ్ జడా ఇమ్మానియేలు రాజు ఆధ్వర్యంలో విలేకర్ల సమావేశం మధ్యహ్నం 12 గం.లకు విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ విలేకర్ల సమావేశానికి మాదిగ సంక్షేమ సంఘ వ్యవస్థపక అధక్షులు, ఆంధ్రప్రదేశ్ కార్మిక శాఖ సంక్షేమ మండలి బోర్డ్ డైరెక్టర్ పెద్ది పోగు కొటేశ్వరరావు పాల్గొని మాట్లాడుతూ నేను 30 సంత్సరాలనుంచి మాదిగ సంక్షేమ సంఘం స్థాపించి నా జాతి మాదిగల కోసం, అన్ని కులాల సేవా సమితి స్థాపించి, అన్ని కులాలలో ఉన్న పేదవారికి ప్రభుత్వం ద్వారా వచ్చే సంక్షేమ పథకాలని అవగాహన చేసి వారికి లబ్ది చేకూర్చాటానికి నా మాదిగ జాతి ప్రజలతో పాటు, అన్ని కులాలలో ఉన్నా పేదవారికి నా వంతు నేను నిస్వార్థమైన ప్రజా సేవ 30 సంవత్సరాల నుండి చేస్తున్నాను. నా సేవను గుర్తించి మా మందిగ కులస్తులతో పాటు, అన్ని కూలలో ఉన్నా పేదలు సంతనూతలపాడుకి నన్ను శాసన సభ్యుడిగా నువ్వు కావాలని, బయట వారు వచ్చి మమ్మల్ని గాలికి వదిలేసి పోతున్నారని, నువ్వు ఐయితేనే మా వెంట ఉండి మా సమస్యలు పరిష్కరిస్తావని సంతనూతలపాడు నియోజకవర్గం అభివృద్ధి చేస్తావని అందరం ఏకమై నన్ను సంతనూతలపాడు ఎమ్మెల్యేగా గెలిపించుకుంటామని అన్నారు. 30 సంవత్సరాలుగా నువ్వు మాకు చేస్తున్న ప్రజా సేవా రుణం తీర్చుకుంటామని,సంతనూతలపాడు నియోజక వర్గ నాలుగు మండలాల అన్ని కమ్యూనిటీలో ఉన్నా మాస్ లీడర్లు నన్ను నువ్వే మాకు శాసన సభ్యుడిగా రావాలని నన్ను పదే,పదే బత్తిడి చేస్తున్నారని ఈ విలేకర్ల సమావేశంలో పెద్ది పోగు కొటేశ్వరరావు తెలియజేశాడు. ఈ విలేకర్ల సమావేశంలో మాదిగ సంక్షేమ సంఘ రాష్ట్ర ఇంచార్జ్ జడా ఇమ్మానియేలు మాట్లాడుతూ,30 సంవత్సరాలనుంచి అన్ని కులాలలో ఉన్న పేదవారికి స్వచ్ఛందంగా ప్రజా సేవ చేస్తూ ఎక్కడ ప్రభుత్వం నుంచి మాకు సమస్య ఉన్నప్పుడు మా వెంట ఉండి మా సమస్యలని సామరస్యంగా పరిష్కరించి మాకు మంచి చేస్తున్న మా పెద్ది పోగు కోటేశ్వరరావు అన్నని సంతనూతలపాడు ఎమ్మెల్యేగా మేము గెలిపించుకుంటామని త్వరలో సంతనూతలపాడు నియోగక వర్గ నాలుగు మండలలో అన్ని కులాల పేద వారిని కలిసి కోటేశ్వరరావు అన్నతో సమావేశం ఏర్పాటు చేస్తామని నాలుగు మండలాలలో ఈ సందర్భంగా విలేక్లకి జడా ఇమ్మానియేలు రాజు తెలియజేశాడు.

# ఐకమత్యంతో ఎన్నికలలో పనిచేద్దాం...జగన్‌ను ముఖ్యమంత్రి చేసుకుందాం

## -మార్కాపురం మండల ఆత్మీయ సమావేశంలో అన్నా రాంబాబు వెల్లడి




మార్కాపురం, మేజర్ న్యూస్.ఐకమత్యంతో ప్రతి ఒక్కరము కష్టపడి వచ్చే ఎన్నికలలో జగనన్న ను మరలా ముఖ్యమంత్రి చేసుకుందామని మార్కాపురం నియోజకవర్గ సమన్వయకర్త గిద్దలూరు శాసనసభ్యులు అన్నా వెంకట రాంబాబు ఆదివారము పట్టణంలోని స్థానిక సెవెన్ హిల్స్ లో జరిగిన మండల నాయకుల ఆత్మీయ సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా అన్నా రాంబాబు మాట్లాడుతూ త్వరలో జనగనున్న ఎన్నికలలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మార్కాపురం నియోజకవర్గం నుండి నన్ను పోటీ చేయమని ఆదేశించడం జరిగిందని నన్ను మార్కాపురం నియోజకవర్గ సమన్వయకర్తగా నియమించారని, వైకాపా పార్టీ కుల మతలకు అతీతమైన పార్టీ అని, వైయస్సార్ పార్టీ మన అందరి పార్టీ అని వచ్చే ఎన్నికలలో ముఖ్యమంత్రి



వైయస్ జగన్మోహన్ రెడ్డి చేపట్టినటువంటి సంక్షేమ పథకాలు అన్నింటిని ప్రజల దృష్టికి తీసుకువెళ్లి ప్రతి ఇంటికి తిరిగి సంక్షేమ పథకాల గురించి అందరము వివరించి వచ్చే ఎన్నికలలో వైకాపా పార్టీని గెలిపించి మరలా జగన్ను ముఖ్యమంత్రి చేసుకుందామని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏపీఐఐసీ చైర్మన్, వైకాపా జిల్లా అధ్యక్షులు మార్కాపురం మాజీ శాసనసభ్యులు జంకె వెంకటరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మార్కాపురం నియోజకవర్గం నుండి అన్నా రాంబాబు పోటీ చేయడం జరుగుతుంది కావున అందరము ఐకమత్యంతో కలిసిమెలసి అన్నా రాంబాబు విజయం కోసం ప్రతి ఒక్కరము కృషిచేసి మరల ముఖ్యమంత్రిగా వైయస్ జగన్మోహన్ రెడ్డిని చేసుకోవటం మన అందరి బాధ్యతని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని జెడ్పిటిసిలు,ఎంపీటీసీలు, సర్పంచులు, మార్కెట్ యార్డ్ చైర్మన్ మాజీ చైర్మన్ గృహసారథులు వైకాపా నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## బూచేపల్లిని కలసిన ముండ్లమూరు నాయకులు



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: దర్శి మాజీ ఎమెల్యే, నియోజకవర్గం ఇంచార్జ్ బూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డిని ముండ్లమూరు, నాయుడుపాలెం గ్రామానికి చెందిన వైకాపా నాయకులు, కార్యకర్తలు మర్యాద పూర్వకంగా కలిశారు. అంబటి వెంకటేశ్వర రెడ్డి, గోపనబోయిన ఫిలిప్ రాజు, పుచ్చా రవీంద్ర రెడ్డి, షేక్ అంజి బాబు, ఏనుముల శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో శివ ప్రసాద్ రెడ్డిని కలిశారు. అనంతరం పుష్ప గుచ్ఛం అందచేసి శాలువాతో శివ ప్రసాద్ రెడ్డిని ఘనంగా సన్మానించారు.

## భారతీయ జనతా పార్టీ ప్రజా పోరు యాత్రను విజయవంతం చేయండి

మార్కాపురం, మేజర్‌న్యూస్: పట్టణంలోని దోర్నాల బస్టాండ్ సమీపంలో గల భారతీయ జనతా పార్టీ కార్యాలయం నందు బిజెపి ఓబిసి రాష్ట్ర నాయకులు రాజా శ్రీకాంత్ అధ్యక్షతన ప్రజాపోరు యాత్రపై విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నియోజకవర్గ ఇన్చార్జి పివి కృష్ణారావు మాట్లాడుతూ పశ్చిమ ప్రాంతానికి తీవ్రని అన్యాయం చేసిన అధికార పార్టీ దురాగతాలను వెలికి తీసేందుకు బిజెపి ప్రారంభించిన ప్రజా పోరు యాత్రకు ప్రజలందరూ సహకరించి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా అధికార పార్టీ ఈ ప్రాంతంలో ఎటువంటి అభివృద్ధి పనులు చేయలేదని, కేంద్రం అందించిన నిధులను ప్రజలకు చేరువు కాకుండా



దుర్వినియోగం చేశారని ఎద్దేవ చేశారు. ఇప్పటికైనా ప్రజలు ప్రాంతీయ పార్టీలకు స్వస్తి చెప్పి కేంద్రంలో అధికారమున్న బిజెపి ప్రభుత్వానికి తోడుగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు మద్దెల లక్ష్మీదేవి, అసెంబ్లీ కో కన్వీనర్ దేవిశెట్టి చంద్రశేఖర్, ఓబీసీ మండల అధ్యక్షులు ఓర్సు వాసు, మండల జనరల్ సెక్రటరీ పోలిశెట్టి నాగార్జున, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్వీ రెడ్డి పాల్గొన్నారు.

## అద్దంకిలో ప్రశాంతంగా గ్రూప్-2 పరీక్షలు




అద్దంకి, మేజర్ న్యూస్: అద్దంకిలో గ్రూప్-2 పరీక్షలు ఆదివారం ప్రశాంతంగా జరిగాయి. మొత్తం ఐదు కేంద్రాలలో 1002 మందిని కేటాయించగా 242 మంది గైర్హాసయ్యారు. 760 మంది పరీక్షలకు హాజరయ్యారు. ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు పటిష్ట బందోబస్తు నిర్వహించారు. ఉదయం 10:30 కి ప్రారంభమైన పరీక్షలు మధ్యాహ్నం ఒంటిగంట వరకు జరిగాయి. ఈ పరీక్షలను జేసీ సిహెచ్ శ్రీధర్, డీఈవో రామారావు తనిఖీ చేశారు.

**పటిష్ట బందోబస్తు....**

అద్దంకిలో గ్రూప్ 2 పరీక్షలు ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రకాశం బాలుర ఉన్నత పాఠశాల, ఎన్టీఆర్ డిగ్రీ కళాశాల, కేఆర్ కే డిగ్రీ కళాశాల, పాలిటెక్నిక్ కళాశాలలో మొత్తం ఐదు కేంద్రాలలో 1002 మంది అభ్యర్థులను కేటాయించగా అందులో 760 మంది పరీక్షకు హాజరయ్యారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులను పోలీసులు క్షుణ్ణంగా పరిశీలించి లోనికి అనుమతించారు.

పరీక్షా కేంద్రాల వద్ద చుట్టుపక్కల జిరాక్స్ సెంటర్లు మూసి వేయించి చుట్టుప్రక్కలకు ఎవరు రాకుండా బందోబస్తు నిర్వహించారు. ముగ్గురు సిఐలు, ఐదుగురు ఎస్ఐలతో పాటు 32 మంది సిబ్బంది బందోబస్తులో పాల్గొన్నారు. పరీక్ష కేంద్రాలను బాపట్ల జిల్లా జెసి సిహెచ్ శ్రీధర్, మరియు డిఇఓ రామారావు తనిఖీ చేశారు.

## వైభవంగా ప్రవల్లిక,మారుతిల వివాహవేడుకలు

### ప్రవల్లిక,మారుతి దంపతులను ఆశీర్వదించిన పూర్వ విద్యార్థులు




పొదిలి,మేజర్‌న్యూస్:చలువాది కృష్ణ, శారదల కుమార్తెడాక్టర్ ప్రవల్లిక,డాక్టర్ మారుతిల వివాహ వేడుకల అంగరంగ వైభవంగా జరిగాయి

.ఈ వివాహ కార్యక్రమంలో 1992-93 బ్యాచ్ పదవతరగతి పూర్వ విద్యార్థులు ఆర్ బాజీ,శాతాల నరసింహారావు,షేక్ ఖాదర్‌బాష,హరి ఎస్వీర్,చంద్రమౌళి,నాగేంద్ర కిరణ్,ప్రవీణమాధవి,తోట మాధవి,సత్యవాణి, భువనేశ్వరి, అంకబాబు, సుప్రజ, జంజం ప్రసాద్,కలువా సుబ్బారావు,చేపూరి సత్యన్నారాయణ,వెంకట్ తదితరులు పాల్గొని నూతన వధూవరులు ప్రవల్లిక,మారుతీలకు అక్షింతలు వేసి ఆశీర్వదించారు.

## విశ్వ విజేత అగ్రోస్ అవార్డు అందుకున్న రాజశేఖరరెడ్డి



పొదిలి,మేజర్‌న్యూస్: ప్రముఖ వ్యాపారవేత్త,రైతు పక్షపాతి యర్రారెడ్డి రాజశేఖరరెడ్డి విశ్వవిజేత అగ్రోస్ అవార్డును అందుకున్నారు.ఆ మేరకు ఒంగోలు ఆస్టిన్ పంక్షన్ హాల్‌లో జరిగిన 27వ సిల్వర్ పబ్లిక్ పంక్షన్ కార్యక్రమంలో ఆగ్రో ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ఎండి కనకాల సత్యన్నారాయణ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు.కార్యక్రమంలో జిఎం విజయ్‌కుమార్,డిఆర్ఎం వెంకట్రావ్,ఏఎస్ఎం కిషోర్,డీలర్లు పాల్గొన్నారు.విశ్వ విజేత అగ్రోస్ అవార్డు అందుకున్న యర్రారెడ్డి రాజశేఖరరెడ్డిని మండల రైతులు ప్రత్యేకంగా అభినందించారు.

## వెన్నా ఇందిరకు వరించనున్న జడ్పీ ఛైర్మన్ పదవి



పొదిలి,మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చొరవతో ప్రస్థుతం జడ్పీ ఛైర్మన్‌గా ఉన్న బూచేపల్లి వెంకాయమ్మ స్థానంలో తర్లుపాడు జడ్పిటిసి సభ్యురాలిగా ఉన్న వెన్నా వెన్నా ఇందిరకు వరించనుంది. ఇందిర భర్త వెన్నా హనుమారెడ్డి మార్కాపురం వైకాపా టిక్కెట్‌ను ఆశించారు.అయితే ఆ టిక్కెట్‌ను చివరకు గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా రాంబాబుకు కేటాయించారు.దీంతో ప్రస్థుత జడ్పీ ఛైర్మన్‌గా ఉన్న బూచేపల్లి వెంకాయమ్మ తనయుడు బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డికి దర్శి వైకాపా సీటు కేటాయించడంతో ఆ స్థానంలో వెన్నా హనుమారెడ్డి సతీమణి ప్రస్థుత తర్లుపాడు జడ్పిటిసి వెన్నా ఇందిరకు జడ్పీ ఛైర్మన్ పదవి ఇవ్వాలని ముఖ్యమంత్రి జగన్ నిర్ణయించారు.ఈ క్రమంలో వెంటనే ఆ పని పూర్తి చేయాలని మాజీ మంత్రి,ఒంగోలుఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డిని ఆదేశించినట్లు సమాచారం.ప్రస్థుతం ఈ విషయం జిల్లాలో రాజకీయవర్గాల్లో తీవ్ర చర్చనియాంశంగా మారింది.

## ఊపిరితిత్తులు ఆరోగ్యంగా ఉండాలంటే ఇవి తినండి చాలు!



మన శరీరంలో ఊపిరితిత్తులు చాలా ముఖ్యమైన అవయవాలు. ఇవి దెబ్బతింటే శ్వాస తీసుకోవడం చాలా కష్టమవడంతోపాటు అతి తక్కువ సమయంలో మనిషి మరణానికి దగ్గరవుతాడు. ఇలా జరగకుండా ఉండాలంటే వాటిని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత. ఇవి బాగుంటే చాలు.. శరీరం మొత్తం ఆరోగ్యంగా ఉంటుంది. రక్తానికి ఆక్సిజన్ అందించడానికి పనిచేస్తుంది. ఊపిరితిత్తులు ఆరోగ్యంగా ఉండాలంటే ఎటువంటి ఆహారం తీసుకోవాలో తెలుసుకుందాం.

శరీరం నుంచి కార్బన్ డయాక్సైడ్‌ను తొలగించడానికి పనిచేస్తుంది కాబట్టి వీటిని ఎప్పుడూ ఆరోగ్యంగా ఉంచుకోవాలి. ఇందుకు సరైన ఆహారం తీసుకోవాలి. నీరు ఎక్కువగా తాగుతుండాలి. బ్రోకలీని ప్రతిరోజు తీసుకోవడంవల్ల ఊపిరితిత్తుల సమస్యలు తగ్గుతాయి. చలికాలంలో ఇది చాలామంచిది. అలాగే మద్యపానం, ధూమపానానికి దూరంగా ఉండాలి.

క్యారెట్ ఊపిరితిత్తులను బలంగా ఉంచుతుంది. ఇందులో విటమిన్ ఏ, సి ఉన్నాయి. అలాగే ప్రతిరోజు దానిమ్మ పండు తినడంవల్ల రక్తాన్ని పెంచి ఆరోగ్యంగా ఉంచుతుంది. ఊపిరితిత్తులను శుభ్రంగా ఉంచుతుంది. పచ్చి బఠానీలు కూడా ఎక్కువగా తీసుకోవాలి. ఇది శరీరంపై మెరుపును తేవడంతోపాటు అనేక వ్యాధులను తగ్గిస్తుంది.

బ్రోకలీలో అధికం మొత్తంలో ఫైబర్ ఉండటంవల్ల జీర్ణ క్రియ సమర్థవంతంగా పనిచేస్తుంది. కాలేయ జీవక్రియ (మెటబాలిజం)ను నియంత్రిస్తుంది. దీనిలో అధికంగా ఉండే యాంటీ ఆక్సిడెంట్లు ఆరోగ్యానికి ఎంతో మంచివి. చాలామంది ఆరోగ్య నిపుణులు కాండాలను తినమని సిఫార్సు చేస్తుంటారు. ఎందుకంటే అవి అధిక స్థాయిలో పోషకాలను కలిగి ఉంటాయి.

## నరాల జబ్బులు.. ఆహారాలు.. ఇంటి చిట్కాలు!!

మానవ శరీరంలో నరాలు చాలా ముఖ్యమైనవి. నరాలు శరీరంలో రక్తాన్ని ఒకచోటి నుండి మరొక చోటికి సరఫరా చేస్తాయి. ఒక్కోసారి నరాలు బలహీనపడితే మనం అనేక అనారోగ్యాలను ఎదుర్కోవలసి వస్తుంది. ప్రస్తుత సమాజంలో చాలామంది విపరీతమైన పని ఒత్తిడి కారణంగా నరాల సంబంధిత వ్యాధులతో బాధపడుతున్నారు.

నరాల బలహీనతతో బాధపడేవారు రెగ్యులర్ గా వ్యాయామం, యోగ అలవాటు చేసుకుంటే నరాల వ్యవస్థ పటిష్టంగా మారుతుంది.ఇక నరాల బలహీనతను తగ్గించడంలో మందుల కంటే పండ్లు మంచి పాత్ర పోషిస్తాయి. దానిమ్మ పండు, నారింజపండు, కివీస్, స్ట్రాబెర్రీలు, బ్లూ బెర్రీలు పుష్కలంగా యాంటీ ఆక్సిడెంట్స్ ఉండడం వలన నరాల ఆరోగ్యానికి ఉపయోగపడతాయి.

అంతేకాదు ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్ అధికంగా ఉండే చేపలను, అవిసె గింజలను, అక్రోట్ గింజలను వాడటం వలన కూడా ఫలితం ఉంటుంది. ముదురు రంగులో ఉండే ఆకుకూరలు కూరగాయలు కూడా నరాల వ్యాధులను తగ్గిస్తాయి. ఇక నరాల సమస్యలతో బాధపడేవారు ప్రతిరోజు ఒక ఇంటి చిట్కాను పాటిస్తే మంచిదని చెబుతున్నారు ఆయుర్వేద నిపుణులు.

ఈ చిట్కాలో భాగంగా ఒక గిన్నె.లో నీళ్లు తీసుకుని అందులో దాల్చిన చెక్క లేదా దాల్చిన చెక్క పొడి వేసుకొని అందులో ఒక నల్ల యాలుకను దంచి వేసుకోవాలి ఆ తర్వాత గ్లాసు నీళ్లను అర గ్లాసు నీళ్లు అయ్యేవరకు మరిగించి వడకట్టి ఇందులో ఆర్గానిక్ బెల్లం కలుపుకొని ప్రతిరోజు తాగాలి. ఈ కషాయాన్ని తీసుకోవడం వల్ల నరాల బలహీనత తగ్గుతుంది. సగానికి సగం నరాల జబ్బులు నయమవుతాయి.ప్రతీరోజూ రాత్రి పడుకునే ముందు ఈ కషాయం తాగితే మంచిది.

# 27న ఒంగోలుకు మాగుంట రాక



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఈనెల 27వ తేదీన ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి ఒంగోలు నగరానికి రానున్నట్లు మాగుంట కార్యాలయం ప్రతినిధి భవనం సుబ్బారెడ్డి పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. ఉదయం 8 గంటలకు నగరంలోని రామ్ నగర్ రెండో లైన్‌లోని మాగుంట కార్యాలయంలో కార్యకర్తలకు అందుబాటులో ఉంటారు. 11 గంటలకు ఒంగోలులో జరిగే స్థానిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. మధ్యాహ్నం 1 గంటకు తిరిగి మాగుంట కార్యాలయంలో కార్యకర్తలకు అందుబాటులో ఉంటారు. 28వ తేదీన ఉదయం 11.30కి ఒంగోలులోని ఎన్జీవో హోంలో నూతనంగా నిర్మించిన కళ్యాణ మండలం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు. మధ్యాహ్నం 1 గంట సమయంలో మాగుంట కార్యాలయంలో కార్యకర్తలకు అందుబాటులో ఉంటారని తెలిపారు.

# తెలంగాణ మంత్రి కోమటిరెడ్డిని కలిసిన శ్రీపతి సతీష్



ఒంగోలు, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర సినిమాటోగ్రఫీ, రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీపతి సతీష్ కలిశారు. మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేశారు. సతీష్‌ను కోమటిరెడ్డి అప్యాయంగా పలకరించారు. ఎన్నికల్లో నా గెలుపుకు కోసం ఏపీ నుండి వచ్చిన విస్తృత ప్రచారం చేయడం ఎప్పటికీ మరిచిపోలేనన్నారు. త్వరలో నేను కూడా ఆంధ్రలో ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారని తెలిపారు. మంత్రిని కలిసి వారిలో సతీష్‌తో పాటు ఆయన మిత్రుడు, ప్రముఖ బంగారు వ్యాపారి నల్లమల్లి బాబులు ఉన్నారు.

# ఒంగోలులో అంబేద్కర్ ఆడిటోరియానికి చొరవ చూపాలి

– సిఎం జగన్‌ను కోరిన బిల్లా చెన్నయ్య



ఒంగోలు, మేజర్‌న్యూస్ :ఒంగోలులో అంబేద్కర్ ఆడిటోరియం ఏర్పాటుకు చొరవ చూపాలని, భవన నిర్మాణానికి నిధులు కేటాయించాలని మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు బిల్లా చెన్నయ్య ముఖ్యమంత్రిని కోరారు. ఇళ్ల పట్టాల పంపిణీ నిమిత్తం ఒంగోలు వచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వినతి రూపంలో అంబేద్కర్ ఆడిటోరియం గురించి సిఎం దృష్టికి తీసుకెళ్లారు. సానుకూలంగా స్పందించిన సిఎం ఆడిటోరియం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. చెన్నయ్యతో పాటు రాష్ట్ర ఉపాధ్యక్షులు బత్తుల వెంకట్రావు, లింగంగుంట కార్తీక్, మాలమహానాడు కార్యకర్తలు పాల్గొన్నారు.

# దామచర్ల గెలుపునకు శ్రమించాలి

## 35వ డివిజన్‌లో ఆత్మీయ సమావేశంలో టిడిపి నేతలు

ఒంగోలు, మేజర్‌న్యూస్ : 35వ డివిజన్‌లో డివిజన్ అధ్యక్షులు రాజేష్ అధ్యక్షతన ఆత్మీయ సమావేశం జరిగింది. వచ్చే ఎన్నికల్లో టిడిపి గెలుపుకు శ్రమించాలని నిర్ణయించుకున్నారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కామరాజు గద్ద కుసుమ కుమారి, తెలుగు నాడు ట్రేడ్ యూనియన్ కౌన్సిల్స్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గోగినేని రామారావు, క్లస్టర్ ఇంచార్జీ గార్లపాటి శ్రీనివాస్‌రావు, డివిజన్ కమిటీ పరిశీలకులుగా మండే శ్రీమన్నారాయణ, గంగవరపు శివకృష్ణ, 153 బూత్ ఇంచార్జ్ మల్లిపెద్ది నాగేశ్వరరావు, 93 బూత్ ఇంచార్జ్ గుండె బొమ్మ వెంకట్రావు, 94 బూత్ ఇంచార్జ్ పోతినేని వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు, అబ్బూరి వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు కాకర్ల అంజయ్య, తెలుగునాడు ట్రేడ్ యూనియన్ కౌన్సిల్స్ నగర కార్యదర్శి నాగేశ్వరరావు నాయక్, మారెళ్ల వాసు బాబు, రాయపాటి వెంకటేశ్వర్లు సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.









# గ్రూప్-2 పరీక్షలు ప్రశాంతం...

**జిల్లావ్యాప్తంగా 49 కేంద్రాల్లో పరీక్షలు**
**ఒంగోలులో క్విస్, శ్రీహర్షిణీలో పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్**

ఒంగోలు, మేజర్‌న్యూస్: జిల్లాలో ఏపీపీఎస్సీ గ్రూప్–2 ప్రిలిమినరీ పరీక్ష ప్రశాంతంగా జరిగిందని కలెక్టర్ ఏ.ఎస్ దినేష్ కుమార్ తెలిపారు. ఆదివారం ఆయన ఒంగోలులోని క్విస్ ఇంజనీరింగ్ కాలేజీ, శ్రీహర్షిణి కాలేజీలను తనిఖీ చేసి, పరీక్షలు రాస్తున్న అభ్యర్థులకు కల్పించిన సదుపాయాలను, భద్రతా ఏర్పాట్లను, సీ.సీ.టీ.వీల ద్వారా నిఘా, పోలీసు బందోబస్తు, తదితర అంశాలను పరిశీలించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో మొత్తం 49 కేంద్రాల్లో ఏపీపీఎస్సీ గ్రూప్–2 ప్రాథమిక పరీక్ష నిర్వహి ంచినట్లు చెప్పారు. పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. పరీక్షా కేంద్రాల్లోనికి ఎటువంటి సెల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు అనుమతించలేదన్నారు. పరీక్షా కేంద్రాల్లో కూడా పరీక్ష జరిగే సమయంలో ఇంటర్ నెట్ నిలిపివేయడం జరిగిందన్నారు.

జిల్లాలోని అన్ని కేంద్రాల్లో పరీక్ష సమయానికి ప్రారంభమైందని, ఎక్కడా ఎటువంటి ఇబ్బందులు లేకుండా పరీక్ష సజావుగా నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంట రూట్ ఆఫీసర్ పి. వెంకటేశ్వర్లు, ఇతర అధికారులు ఉన్నారు.

# దళిత అభ్యున్నతికి బిజేపి పెద్దపీట

**వచ్చే ఎన్నికల్లో బిజేపిని ఆదరించాలి**
**శ్రీరామ్ కాలనీలో 'దళిత రచ్చ బండ'లో బిజేపి ఎస్సీ రాష్ట్ర నేతలు పిలుపు**





ఒంగోలు, మేజర్‌న్యూస్ : దళితుల అభ్యున్నతికి కేంద్ర ప్రభుత్వం పెద్ద పీట వేసిందని బిజేపి ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు గుడిసె దేవానంద్ అన్నారు. వచ్చే ఎన్నికల్లో బిజేపిని దళితులు ఆదరించాలని పిలుపునిచ్చారు.

ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు పి. లక్ష్మణ్, ఎస్సీ మోర్చా జోనల్ ఇంఛార్జి పేముల మోజేష్ ఆధ్వర్యంలో ఆదివారం నగరంలోని కర్నూల్ రోడ్‌ని శ్రీరామ్ కాలనీలో దళిత రచ్చ బండ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు గుడిసె దేవానంద్ పాల్గొని మాట్లాడారు. మోడీ ప్రభుత్వంలో దళిత వర్గాలను దగ్గరకు తీసి అన్ని అభివృద్ధి పథకాలు అమలు చేస్తున్నారన్నారు. రాబోవు సాధారణ ఎన్నికలలో దళితులందరు బిజెపికి మద్దతుగా నిలవాలని కోరారు.

ఒంగోలు అసెంబ్లీ కన్వీనర్ యోగయ్య యాదవ్ మాట్లడుతూ దేశానికి స్వాతంత్రం వచ్చిన దగ్గర నుండి కాంగ్రెస్ పార్టీ దలితులను మోసం చేసి ఈ వర్గాలను ఓట్ బ్యాంక్‌గా మలచుకొని దగా చేసిందన్నారు. 2014లో బిజెపి అధికారంలోకి రావటానికి దళితులే ప్రధాన కారణమని కొనియాడారు. రాబోవు సాధారణ ఎన్నికలలో బిజెపికి దళితులు మద్దతుగా నిలవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శులు డి. శివాజీ యాదవ్, కె.నాగేశ్వరరావు, జిల్లా ఇంఛార్జి రవిశంకర్, పార్లమెంటు కన్వీనర్ సెగ్గెం శ్రీనివాసరావు, జిల్లా అధికార ప్రతినిధి బొద్దులూరి ఆంజనేయులు, దారా సాంబయ్య, తోగంటి శ్రీనివాసరావు, రాయపాటి అజయ్, బొద్దులూరి ఆంజనేయులు, అల్లరి రామయ్య, ఐ.సీతారామయ్య, పి.ఉమారాణి, ఐ.కోటేశ్వరి, టి. సత్యవతి, కృష్ణవేణి, విజయ రావ్, కాటా రాధాకృష్ణ మూర్తి, విజయ్ మోడీ, గుర్రం సత్యనారాయణ, మిరియం శ్రీనివాసరావు యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి, జనసేన కూటమికి ప్రజలు బుద్ది చెబుతారు

**మళ్లీ జగన్మోహన్‌రెడ్డి సిఎం కావడం ఖాయం**
**మీడియాతో వైసీపి నాయకుడు రావూరి బుజ్జి**



ఒంగోలు, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ కూమిటీకి ప్రజలు బుద్ధి చెప్పేందుకు రాష్ట్ర ప్రజలు సిద్ధంగా ఉన్నారని వైసీపి యువ నాయకులు రావూరి బుజ్జి హెచ్చరించారు. ఒంగోలులోని వైసీపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో జనసేన, టిడిపిపై విరుచుపడ్డారు. వైయస్ జగన్మోహన్‌రెడ్డి పేద, మధ్యతరగతి ప్రజలకు చేసిన మంచి పనులకు, అలాగే పథకాల వల్ల లబ్ది పొందిన ఎంతో మంది తెలుగు ప్రజలు ఈ రోజు జగన్మోహన్ రెడ్డి వెంట ఉన్నారన్నారు. మీరేదో దొంగ కుటుంబం ఏర్పరచుకొని ప్రజలను మోసం చేయాలనుకుంటే ప్రజలంతా అమాయకులు కాదని హితవు పలికారు. రాబోయే ఎన్నికలలో మీ కూటమికి ఆ 24 సీట్లే వస్తాయని అన్నారు. కాపు కులంలో పుట్టిన పవన్ కళ్యాణ్ కాపులను పట్టించుకోకుండా కాపులు అందరు కలిపి చంద్రబాబు నాయుడుని సీఎం చేయాలి అని పోరాటం చేస్తున్న మీకు కాపులు ఎవరు మద్దతు ఇవ్వరని, మీ స్వలాభం కోసం పార్టీని టిడిపికి తాకట్టు పెట్టారని తెలిపారు. ప్రతి మీటింగ్‌లో జనసైనికులు సీఎం అనే అరుపులు మీకు వినపడలేదా, అంటూ పవన్ కళ్యాణ్‌పై ప్రశ్నలు గుప్పించారు. వంగవీటి మోహన్ రంగాకి మీ చిన్నతనంలో నేను టీ కప్పు కూడా అందించానని చెప్పారు. ఈరోజు అదే వంగవీటి మోహన్ రంగా కుమారుడు వంగవీటి రాధాకు టిడిపి టికెట్ ఇవ్వకుండా ఉంటే అది మీకు ఏమనిపిస్తుందో ఒకసారి ఆలోచించు కోవాలి ఇదంతా కాపు కులస్తులకి నమ్మకద్రోహం చేసినట్టు అని మాకు అనిపిస్తుంద న్నారు. అలాగే ప్రస్తుతం రాష్ట్రంలో జరుగుతున్న సంక్షేమ పథకాల వల్ల ఎంప్లాయిస్‌కు జీతాలు కొంచెం లేట్ అవ్వడం జరుగుతుంది అని అదే జనసేన టిడిపి కూటమి అధికారంలోకి వస్తే...? ఇంతకంటే ఎక్కువ పథకాలు ఇస్తామని అంటున్నారు. ఇంతకంటే ఎక్కువ పథకాలు వాళ్ళు ప్రకటిస్తే అప్పుడు మీ జీతాలు ఏ తేదీకి పడతాయో ఒకసారి పెద్ద మనసుతో ఎంప్లాయిస్ ఆలోచించాలని బుజ్జీ అన్నారు. అలాగే పేద మధ్యతరగతి ప్రజల సొంతింటి కల నెరవేర్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ఆ పట్టుదలతోనే 25 వేలమంది ప్రజలకు పట్టాల అందించిన ప్రకాశం జిల్లా సుప్రీం బాలినేని శ్రీనివాసరెడ్డికి ఒంగోలు పట్టణ ప్రజల తరుపున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ బీసీ సెల్ నగర కార్యదర్శి పెండ్యాల శీను పాల్గొన్నారు.

# వైసీపీ ప్రభుత్వంలో మత్స్యకారుల అభివృద్ధి శూన్యం:ఎమ్మెల్యే స్వామి



సింగరాయకొండ, మేజర్‌న్యూస్: మత్స్య కార గ్రామాల అభివృద్ధి తెలుగుదేశం పార్టీలోనే జరిగిందని కొండెపి శాసన సభ్యులు డోల బాల వీరాంజనేయ స్వామి తెలిపారు. బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా ఆదివారం మండల పరిధిలోని పాకల పంచాయతీ పోతయ్య గారి పట్టపు పాలెంలో జరిగింది. ముందుగా ఆయన పోతయ్య పట్టపాలెంలో అమ్మవారి ఆల యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ తెలుగుదేశం పార్టీ పాలనలో మత్స్యకారుల సంక్షేమం కోసం 800 కోట్ల రూపాయలు ఖర్చు చేసిందని మత్స్య కారులకు గుర్తు చేశారు. 50 సంవత్స రాలకే మత్స్యకారులకు పెన్షన్ అందించిన ఘనత తెలుగుదేశం పార్టీకేదక్కుతుంద న్నారు. మత్స్యకారుల పిల్లల కోసం రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేయడంతో పాటు, మత్స్యకారులకు సబ్సిడీ ద్వారా వలలు, బోట్లు, డీజిల్, ఐస్ బాక్సులతోపాటు మత్స్యకారులు వేటకు వెళ్లేందుకు టీవీఎస్ ద్విచక్ర వాహనాలను కూడా తెలుగుదేశం ప్రభుత్వం అందించిం దన్నారు. మత్స్యకారులకు అవసరమైన పనిముట్లు కూడా ఆదరణ పథకం ద్వారా అందించామన్నారు. మత్స్యకార గ్రామాల్లో తుఫాన్ ప్రభావాల నుండి తట్టుకునే విధంగా తుఫాన్ షెల్టర్ల నిర్మాణం తెలుగుదేశం ప్రభుత్వంలోనే తెలియ జేశారు. వేట నిషేధ సమయంలో మత్స్య కార కుటుంబాలకు 4000 రూపాయల మృతి అందించి తెలుగుదేశం ప్రభుత్వం వారిని ఆదుకుందన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్న కాలంలో ఆక్వా ఎగుమతుల్లో దేశం ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు. రాష్ట్రంలో 20 లక్షలకు పైగా మత్స్యకార కుటుంబాలు ఉంటే ప్రస్తుత వైసిపి ప్రభుత్వం కేవలం లక్ష మందికి మాత్రమే మత్స్యకార భరోసా అందించి తీవ్ర ఇబ్బందులకు గురి చేశా రన్నారు. కుటుంబంలో నలుగురు వేటకు వెళుతుంటే ఒక్కరికి మాత్రమే భరోసా కల్పించి గంగపుత్రుల పొట్టలు కొట్టిన ఘనత వైసీపీ ప్రభుత్వాని దేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ కచ్చితంగా అధికారం లోనికి వస్తుందని, మత్స్యకార గ్రామాలను పూర్తిస్థాయి లో అభివృద్ధి చేయడమే కాకుండా సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో అందిస్తామని వారికి హామీ ఇచ్చారు. త్వరలో జరగబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఇంటింటికి తిరిగి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వేల్పుల సింగయ్య,తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు కోనపురెడ్డి సుబ్బారావు, నాయకులు మించల బ్రహ్మయ్య, సన్నిబోయిన మాలకొండయ్య, వేల్పుల వెంకట్రావు, బక్క రమణారెడ్డి, పాకల గ్రామ సర్పంచ్ సైకం చంద్రశేఖర్, శీలం చంటి, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పసి పిల్లల్లో నోటి శుభ్రత కోసం చిట్కాలు



మీ పిల్లలకు మంచి దంత సంరక్షణను బోధించడం వలన రాబోయే కాలంలో వారి దంతాలు సురక్షితంగా ఉంటాయి. మీరు కింది దశలను అనుసరించడం ద్వారా మీ పిల్లల్లో దంత క్షయాన్ని నివారించవచ్చు మరియు అతని/ఆమె అందమైన నవ్వును కొనసాగించవచ్చు. **చెకప్ చేయించండి:** మీ పిల్లలను వారి మొదటి పుట్టిన రోజు తర్వాత ఒక దంత వైద్యుని వద్దకు తీసుకుని వెళ్లి, వారి దంతాలను పరీక్ష చేయించాలి. ముందుగానే నివారణ చర్యలను చేపట్టడం వలన మీ సమయం మరియు డబ్బు ఆదా చేయవచ్చు మరియు మీ పిల్లల దంతాల ఆరోగ్యం చాలా ముఖ్యం. కనుక మీ పిల్లలను తప్పక దంత వైద్యుని వద్దకు తీసుకుని వెళ్లాలి.

**ఆరోగ్యకరమైన అలవాట్లు...**

పుట్టిన తర్వాత కొన్ని రోజుల వరకు, శుభ్రమైన గుడ్డతో లేదా తేమ గల గాజుగుడ్డ ప్యాడ్‌తో వారి పంటి చిగుళ్లను శుభ్రం చేయడం ద్వారా మీ బిడ్డ యొక్క నోటిని శుభ్రంగా ఉంచాలి. దంతాలు వచ్చిన తర్వాత, పిల్లల టూత్‌బ్రష్‌తో మరియు ఫ్లోరైడ్ గల టూత్‌పేస్ట్‌తో రోజుకు రెండుసార్లు బ్రష్ చేయాలి. పిల్లలు నిద్రపోతున్నప్పుడు వారి నోటిలో పాల సీసా ఉంచవద్దు: మీ పసిబిడ్డ నిద్రపోయే సమయంలో వారి నోటిలో పండ్ల రసాలు, ఫార్ములా లేదా పాలు సీసాను ఉంచవద్దు. చక్కెర గల ద్రవాల వలన మీ బిడ్డ దంతాలపై ఒక పొర ఏర్పడి, అది బ్యాక్టీరియాను పెంచుతుంది, దీని వలన మీ బిడ్డ దంతాలు పాడు కావచ్చు.

**పాసిఫైయర్:** 6-12 నెలల వయస్సులో పాసిఫైయర్ (కృత్రిమ చనుమొనలు)ను ఉపయోగించడం ఆపివేయాలని సిఫార్సు చేస్తున్నాము ఎందుకంటే దీని వలన మాలోక్లుసిన్ సంభవిస్తుంది.

**పండ్ల రసాలను మితంగా ఇవ్వాలి**

మీ పిల్లలకు రోజుకు 100-120 మిల్లీలీటర్ల 100% పండ్ల రసాన్ని మాత్రమే ఇవ్వండి ఎందుకంటే పండ్ల రసాలను ఎక్కువగా తాగడం వలన ఎనామిల్ (దంతాల పైపూత) క్షీణత సంభవిస్తుంది. భోజన సమయాల్లో మాత్రమే చక్కెర గల పానీయాలు మరియు పదార్థాలను ఇవ్వండి, పండ్ల రసాలను అదనపు ఆహారం వలె మాత్రమే ఉపయోగించండి.

**ధ్యానం**

యాంటీబయాటిక్స్ మరియు కొన్ని ఆస్తమా మందుల వలన నోటిలో ఫంగల్ ఇన్ఫెక్షన్ ఏర్పడుతుంది, దీనిని ఓరల్ థ్రష్ అంటారు. ఫంగల్ ఇన్ఫెక్షన్‌ల యొక్క సంకేతాల్లో నాలికపై లేదా నోటి లోపల తెల్లని, పెరుగు వంటి మాసికలు కనిపిస్తాయి. మీ పసిబిడ్డకు ఎక్కువ మందులను ఉపయోగిస్తున్నట్లయితే ఎంత తరచుగా వారి బ్రష్ చేయాలో తెలుసుకోవడానికి మీ దంత వైద్యులను సంప్రదించండి.

# పాప్‌కార్న్‌తో గుండె సమస్యలు

సినిమా చూస్తున్నప్పుడో, క్రికెట్ చూస్తున్నప్పుడో సరదాగా పాప్‌కార్న్ తినాలని చాలామందికి అనిపి స్తుంటుంది. కానీ, వీటిని ఎక్కువగా తినడం మంచిది కాదంటున్నారు

**వైద్య నిపుణులు.**

ఏదైనా పనిలో పడితే ఎంత తింటున్నామో, ఏం చేస్తున్నామో ఒక్కోసారి పట్టించుకోం. సినిమా థియే టర్లలోనూ సినిమా చూస్తూ పాప్‌కార్న్ ఎంత తింటు న్నామో కూడా పట్టించుకోం. ఇలా ఎక్కువ పాప్‌కార్న్ తినడం వల్ల గుండె సంబంధిత సమస్యలు తలెత్తుతా యట. నాన్‌స్టిక్ కుక్‌వేర్, ప్యాకింగ్ చేసినటు వంటి పాప్‌కార్న్ వంటి వాటిలో పెర్‌ఫ్లోరూక్టానిక్ యాసిడ్ రసాయనం ఉన్నట్లు కనుగొన్నారు. ఇలాంటి పదార్థాల ను తీసుకొనే వెయ్యి మందిపై పరీక్షలు జరిపాకే ఈ విషయం వెల్లడించారు శాస్త్రవేత్తలు. ఈ రసాయనం రక్తంలో ఎక్కువ మోతాదులో ఉన్నట్లు కనుగొన్నారు. దీనివల్ల గుండె సమస్యలు తలెత్తాయంటున్నారు. అయితే పూర్తి స్థాయిలో ఈ పరిశోధనలు జరుగలేదట. కాబట్టి ఇది సరైన పరిశోధనా? కాదా? అని నిర్ధారించలేమంటున్నారు వైద్యులు. ఏదైనా మితంగా తింటే పర్వాలేదని సలహా కూడా ఇస్తున్నారు.